

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 104 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 15, మార్చి 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





నిత్యవసరాలు కొనుక్కోలేని పరిస్థితిలో పేదలు

పన్నుల రూపంలో పేదలపై పెనుబారం

వ్యాపారాల విలువలు పెరిగిన కొలది పేదరికం పెరిగిపోతుంది

ధనం మొత్తం సంపన్నుల చేతుల్లో చేరిపోతుంది

గుడిసె వాసులకు కూడా పన్నుల చెల్లింపులో మినహాయింపు లేదు

కడు పేదరికం అనుభవిస్తున్న పేదలు విలవిలలాడుతున్నారు

పన్నులు కట్టని పేదలపై కక్షలు కడుతున్నది ఎవరు

సంక్షేమ పథకాల అమలులో జాప్యమే పేదరికం పెంచి పోషిస్తుంది

నిత్య అవసరాలు అత్యవసరమైనా కూడా పన్నుల భారం తప్పడం లేదు

పేదోడిపైనే పన్నుల భారం ఉన్నోడికి డోకా లేదు

పేదోడు పన్నులు చెల్లించకుంటే బెదిరిస్తున్నారు మరి ఉన్నోడి పరిస్థితి ఏంది

డాక్టర్ బరిగెల శివ

# పేదలపై పెరిగిపోతున్న పన్నుల భారం!




హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

దేశంలో పెరిగిపోతున్న అప్పుల వల్ల దేశ ప్రజలైన ప్రతి ఒక్కరిపై అప్పుల భారంతో పాటు పన్నుల భారం కూడా పెరిగిపోతుందని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు.ఆర్థిక భారం అంతా పేదోడే భరిస్తున్నాడని ఆర్థిక హక్కులన్నీ పేదోటిపైన్నే రుద్దుతున్నారని ధనుకులకు సంపన్నులకు పన్నుల మినహాయించడమే కాకుండా జీఎస్టీ లాంటి మినహాయింపులతో పాటు వేల కోట్ల రూపాయల బ్యాంకు రుణాలను ప్రభుత్వాలు భరిస్తూ వెసులుబాటు కల్పిస్తున్నాయన్నారు పేదవాడి జీవిత విధానాన్ని అందనంత ఆగాదానికి నెట్టివేస్తున్నారన్నారు.ప్రజలు జీవించాలంటనే భయపడే పరిస్థితికి దేశ పరిస్థితులు దిగజారిపోతున్నాయని వాటిని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నప్పటికిని దేశ ప్రజల్లో బాధ్యతాయుతమైన భావనలు దినదినానికి దిగజారిపోవడం స్పష్టంగా తెలియజేయబడుతుందన్నారు. దేశంలో సుమారుగా 250 లక్షల కోట్ల రూపాయలకు అప్పు పెరిగిపోగా దేశంలోని పేదల బతుకులు బాగుపడ్డాయా అని అంటే అది ఏ మాత్రం చెప్పుకోలేని దిగజారుడు స్థితికి చేరిపోయిందన్నారు.ఇంటి పన్ను రూపంలో,కరెంటు బిల్ల రూపంలో,నల్ల బిల్లుల రూపంలో,నిరంతరం గుడిసవాసులపై పన్నుల భారం వేస్తున్న కేంద్ర ప్రభుత్వం జీవించడానికి కావలసిన చదుపాయాలను నిత్యవసరాలు ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.అన్ని రాష్ట్రాల నుండి నిధులను లాక్కుంటున్న కేంద్ర ప్రభుత్వం ఆయా రాష్ట్రాలలోని పేదలను ఆదుకోవడానికి మాత్రం రాష్ట్ర ప్రభుత్వాలకు నిర్దిష్టమైన ఆదేశాలను గాని అనుమతులను గాని ఇవ్వలేకపోతుండడం పేదరికం పెరిగిపోవడానికి బలమైన కారణం అన్నారు.మరోవైపు కేంద్రప్రభుత్వం అన్ని రాష్ట్రాల నుండి స్వీకరిస్తున్న ధన సముదాయాన్ని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలపై పన్నుల రూపంలో వస్తువులు చేస్తున్నారని దాని వల్ల కూడా పేదలకు కష్టాలు తప్పడం

- మిగతా 2లో..

## రాయపర్తిలో బెల్ట్ మద్యం రాజ్యం !

సిండికేట్‌గా మారిన వైన్ షాపులు

బెల్ట్ షాపుల వల్ల యువత జీవితం నాశనం...!

తల్లిదండ్రుల ఆవేదన...!

వైన్ షాప్ ల సిండికేట్ బర్గతం...!

అబ్కార్ నిబంధనలు బేఖాతరు

గ్రామాలకు స్టిక్కర్ తో మద్యం సరఫరా

ప్రశ్నించిన వారిపై భౌతిక దాడులు

అబ్కార్ అధికారుల మౌనం ఎందుకు?

అధికారులు చర్యలు తీసుకుంటారా లేదా?




2

## ఫోర్జరీదారులకు పవర్ ఎక్కువ

తప్పుడు ప్రచారాలతో రెచ్చిపోతున్న ప్రభుత్వ ఉద్యోగులు

వృద్ధురాలును వేధిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు

ఫోర్జరీ పత్రాలను సృష్టించుకుని సమాజాన్ని తప్పుతోవ పట్టిస్తున్నారు

ప్రార్థన సంఘాన్ని,చర్చ్ ను ఖాళీ స్థలం అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు

నిజాన్ని ప్రశ్నిస్తే ఎక్కడలేని ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఫోర్జరిదారులు

వరంగల్ పాస్టర్ జోసెఫ్ సంఘంలోనే వడ్డేపల్లి చర్చి గురించి విచారణ జరగాలి

సంఘంతో సంబంధం లేని వ్యక్తులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు

బహిరంగ చర్చలో బయటపడనున్న ఫోర్జరీ పత్రాల బాగోతాలు

7

## గుండెపోటుతో తండ్రి మరణం..

6

కన్నీళ్లతో పరీక్షకు కొడుకు..!

## మొబైల్ డేటా వృథా అవుతుందా?

28 రోజుల ప్లాన్‌ను 'ఒక నెల' అని ఎందుకు పిలుస్తున్నారు?

పార్లమెంట్‌లో ప్రశ్నలు, ప్రజల్లో ఆగ్రహం

7






## కో"లా"నా మజాకా...

అడ్మిషన్ ప్రక్రియలో రూల్స్ బ్రేక్ చేసిన ఏఆర్ కోల. శంకర్.

టైం బార్ పర్మిషన్ ఎంత కాలం ఉంటుంది.

"లా" కళాశాల ప్రిన్సిపల్ కండ్లు మూసుకున్నాడా.

ఫైనల్ ఇయర్ పూర్తికాకుండానే బ్యాక్లాగ్స్ రాసుకోవడానికి అనుమతెలా లభించింది.

34 సంవత్సరాల తర్వాత కోర్సు చదివే హక్కులు ఉన్నాయా.

కోల శంకర్ తన ఫైల్ తనే రాసుకున్నాడు.

34 సంవత్సరాల గ్యాప్ అడ్మిషన్ ఈసీలో ఎందుకు పెట్టలేదు.

రెగ్యులర్ ఉద్యోగికి పార్ట్ టైం అడ్మిషన్ ఎలా సాధ్యమవుతుంది.

అకాడమిక్ సెనేట్ అవకలపై విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్న విద్యార్థులు.

అందరి అడ్మిషన్లపై కొరివి పెట్టే కోల శంకర్ వీసీ పేరును ఎలా వాడుకుంటున్నాడు.

ఏ ఆర్ కోల.శంకర్ ఒక్కనికే ప్రత్యేకత ఏమిటి.

2

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
సామాన్యుడి ఆయుధంగా

# అపరిశుభ్రంగా ఉన్న వంట గదులు,తరగతి గదులు..

**నిర్లక్ష్యం వహించిన ఇంచార్జ్ ప్రిన్సిపల్, డిప్యూటీ వార్డెన్‌ల సస్పెండ్**
**నర్సింగ్ సిబ్బందికి షోకాజ్ నోటీస్**





**జై భీమ్ న్యూస్ /పర్వతగిరి**

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని జమాల్ పురం గ్రామంలో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న '99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' లో భాగంగా జిల్లా కలెక్టర్ డా.సత్య శారద ఆకస్మికంగా సందర్శించి పాఠశాల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యశారదా దేవి పాఠశాలలోని తరగతి గదులు, రికార్డు గది, భోజనశాల, వంటగది, స్టోర్ రూమ్‌లు మరియు పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. పరిశీలనలో తరగతి గదులు, వంటగది అపరిశుభ్రంగా ఉండడం, గమనించిన కలెక్టర్ తీవ్ర అసహనానికి గురయ్యారు.విద్యార్థుల ఆరోగ్యాలపట్ల కనీస పట్టింపు ఉండదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా ఆహార పదార్థాల నిల్వ మరియు పరిశుభ్రతపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని విద్యార్థుల ఆరోగ్యంమే ప్రభుత్వం ధ్యేయమని సూచిస్తూ,నిర్లక్ష్యం వహించిన డిప్యూటీ వార్డెన్ సంధ్యారాణి,ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ శారదలను సస్పెండ్ చేయడానికి ప్రతిపాదనలు పంపించాలని సంబంధిత డీసీఓను కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళిక అమలులో నిర్లక్ష్యం వహించడం, విద్యార్థుల విద్యా కార్యకలాపాల పట్ల సరైన పర్యవేక్షణ లేకపోవడంతో కలెక్టర్.. పీఓ అపర్ణ, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రేవతిలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. అలాగే విద్యార్థులకు అందించే ఔషధాల నిర్వహణలో బాధ్యత వహిస్తున్న బీజీఎన్ఎం (నర్సింగ్ సిబ్బంది)కు సరైన అవగాహన లేకపోవడం, విధుల్లో అలసత్వం ప్రదర్శించడం పట్ల కలెక్టర్ షో కాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా బిసి సంక్షేమ అధికారి పుష్పలత తో పాటు జిల్లా అధికారులు మరియు తదితరులు ఉన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉందే కానీ... ఆరోగ్య అవగాహన ఎక్కడ..?

**మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో జరగాల్సిన కార్యక్రమాలు కాగితాలకే పరిమితమా..?**




**జై భీమ్ న్యూస్ /పర్వతగిరి**

పర్వతగిరి మండలంలోనీ గ్రామీణ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కీలకంగా ఉండాల్సిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (ౕాఎజ) ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమవుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆరోగ్య విధానాల ప్రకారం ౕాఎజ పరిధిలోని గ్రామాల్లో ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడం మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో నిర్వహించాల్సిన ముఖ్యమైన బాధ్యతగా ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఆ కార్యక్రమాలు కనిపించకపోవడం గమనార్హం. గ్రామాల్లో గర్భిణీ స్త్రీల సంరక్షణ, పిల్లలకు టీకాలు, కుటుంబ నియంత్రణ, పోషకాహారం, పరిశుభ్రత, అంటువ్యాధుల నివారణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ాాచీవీలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బందిపై ఉంది. అయితే ఈ కార్యక్రమాలు చాలా చోట్ల కేవలం రికార్డులకే పరిమితమవుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే అవకాశాలు పెరుగుతున్నా ప్రజలకు ముందస్తు జాగ్రత్తలపై సరైన సమాచారం చేరడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరోగ్య శిబిరాలు, గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, అలాంటి కార్యక్రమాలు అరుదుగా మాత్రమే కనిపిస్తున్నాయని గ్రామస్థులు అంటున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జరుగుతున్న కార్యక్రమాలను మెడికల్ ఆఫీసర్ పర్యవేక్షిస్తూ సిబ్బంది పనితీరును సమీక్షించాల్సి ఉండగా, ఆ వ్యవస్థ కూడా ప్రశ్నార్థకంగా మారిందని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ ఆరోగ్య సేవలను గ్రామీణ ప్రాంతాలకు తీసుకెళు_న్నప్పటికీ, అవగాహన కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో కనిపించకపోవడం ప్రజల్లో అనుమానాలు కలిగిస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ౕాఎజల పనితీరుపై సమీక్ష నిర్వహించి గ్రామాల్లో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు సమర్థవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# పేదలపై పెరిగిపోతున్న పన్నుల

మొదటి పేజీ తరువాయి

లేదనేది స్పష్టంగా వెల్లడవుతుందన్నారు. వ్యాపారస్తులకేమో అన్ని రకాల వెసులుబాటు కల్పిస్తూ ఎన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ రుణాలు మాఫీ చేయడమే కాకుండా వ్యాపారాలలో వస్తున్న నష్టాలను కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే భరించే పద్ధతులను అనుసరిస్తున్నప్పుడు పేదవాడి ఓట్లతో గట్టెక్కిన ప్రభుత్వాలు పేదవాడి పై పన్నుల భారం పెంచుతూ అణిచివేయడం ఏంటంటూ విచారం వ్యక్తం చేశారు.అత్యంత ఘోరమైన విషయాలను పరిశీలించాల్సి వచ్చినప్పుడు 10,000 రూపాయలు జీతాలుగా తీసుకునే పేద కార్మికులపై కూడా జీఎస్టీ లాంటి బాణాలు వేస్తున్నప్పుడు కార్మిక చట్టాలు కనుగుణంగా ప్రతి కార్మికుడికి 21రూపాయల జీతాన్ని ఇవ్వకుండా ఎందుకు వేధిస్తున్నారని నిలదీశారు.145 కోట్ల మంది కలిగిన భారత దేశంలో పేదవాడు కట్టే పన్నులే లక్షల కోట్ల రూపాయలు అవుతున్నాయని ప్రస్తుతం భారతదేశంలో కాస్ట్లీ రాజకీయాలు పెరిగిపోవడం వల్ల పేదలు కడుతున్న పన్నులన్నీ రాజకీయ వెసులుబాటు కోసం రాజకీయ అవసరాల కోసం రాజకీయ ఎన్నికల నిర్వహణ కోసం రాజకీయాల్లో ఆయా పార్టీలు భల నిరూపణలను ప్రదర్శించుకోవడం కోసం నానా రకాలుగా వాడుకుంటూ ఉపయోగించుకుంటున్నారని తెలిపారు.అతి భయంకరమైన భ్రష్టు పట్టించే పనులన్నీ రాజకీయాలతోనే సాధ్యమని కాకపోతే రాజకీయమే చట్టాన్ని సమాజాన్ని న్యాయస్థానాలను పేద ప్రజలను శాసిస్తుందని తెలియజేస్తూ ఏది ఏమైనా స్వార్థం ముదిరిన రాజకీయాలలో నీతి నిజాయితీ నిస్వార్థపు ప్రజాసేవ మినహాయిస్తే పేద ప్రజల అభివృద్ధిని ఆటంక పరిచే పనులన్నీ సాధ్యమేనన్నారు.పేదవాడిని ఎక్కడ ఇబ్బందులకు గురిచేసిన పర్వాలేదు గాని అన్నం సమకూర్చుకునే కాడ, చదువుకునే కాడ, నివాసం కాడ, వైద్య సేవలు పొందుకొనే కాడ మాత్రం ఏలాంటి ఇబ్బందులకు గురి చేయొద్దని తెలిపారు.పేద ప్రజలు పన్నుల రూపంలో కడుతున్న పైసలను పేదవాడి అభివృద్ధికే ఖర్చు చేయబడే విధంగా సహాయపడగలుగాలని తెలియజేశారు.నీతిమాలిన రాజకీయాలు పెంపొందించబడుతున్న కొద్ది పేదవాడిపై పన్నుల భారం పెరుగుతూనే ఉంటుందని దానిలో భాగంగానే పేదవాడు సమకూర్చుకుంటున్న నిత్యవసరాలు పన్నుల రూపంలో వేధిస్తున్నాయని తెలియజేశారు.పేదవాడు చెల్లించే పది రూపాయల కోసమైనా పేదవాడి అభివృద్ధికి ప్రభుత్వాలు కట్టుబడి ఉండాలని పేదలను విసిగించి వేజారించి ఇబ్బందులు పెడితే ఆయా ప్రభుత్వాలు పేదలను వేధించినవారు అవుతారని గుర్తు చేశారు.వ్యాపారస్తులకు ఉద్యోగులకు రాజకీయ నాయకులకు పేదవాళ్లకు అందరికీ కలిపి ఒకే రకమైన పన్నులు కట్టే చట్టాలను అమలుపరుస్తూ కొనసాగిస్తున్నందున పెద్దోళ్ళ ముందు పేదవాడి జీవితం చిందరవందర అవుతుందని గుర్తు చేశారు.పేదవాళ్ల బతుకులు మారడం ఏమోగానీ పేదవాడు కట్టే పన్నుల భారం మాత్రం ప్రతిరోజు పెరుగుతూనే ఉన్నాయని ఏదో ఒక రూపంలోనైనా ప్రభుత్వాలు పేదల దగ్గర పన్నుల రూపంలో డబ్బులు వసూలు చేస్తున్నారని గుర్తు చేశారు.ఇంటి ముందు చెత్త తీయడం మొదలుకుంటే ప్రతి ఇంటిపైన ఐదు నుండి ఆరు రకాల పన్నులరూపంలో వసూళ్లకు పాల్పడుతూ పేద ప్రజల డబ్బులను ప్రభుత్వాలు తీసుకుంటున్నాయని వాటిని తిరిగి పేదలకు సంక్షేమల రూపంలో ఇవ్వడానికి చూస్తున్నారని ఎద్దేవ చేశారు.పన్నులు కడుతున్న పేదలకు సంక్షేమలు అందడం లేదంటూ తెలియజేస్తూనే పేదలకు చెల్లించబడే సంక్షేమలలో కూడా అనేక రకాల దళారీ వ్యాపారాలు జరుగుతున్నాయని మొత్తం మీదుగా ప్రభుత్వ సంక్షేమాలు పేదలకు చేరేవరకు పేదలు అన్ని రకాల భారాలను అనుభవించాల్సి వస్తుందని బాధ వ్యక్తం చేశారు.పేదలను దళారీ వ్యవస్థ ఒకవైపు దోచుకోవడం గమనిస్తున్న లోపే మరోవైపు పన్నుల రూపంలో ప్రభుత్వం పేదవాళ్లను దోసుకుంటుందని అది ఎంతటి హేయమైనా చర్య లాంటిదో ప్రభుత్వాలు గమనించాలన్నారు.అన్నిటికన్నా మించి పేద విద్యార్థులు చదువుకుంటున్న ఫీజులపై ప్రభుత్వాలు ఎక్కడలేని రుబాబును చెలాయిస్తున్నారని అన్నారు.చివరకు పేదవాని హక్కుగా భావించే విద్యా వైద్యం నివాసం లాంటి ప్రధాన అంశాలలో ప్రభుత్వాలు కుప్పలు కుప్పలుగా పన్నులు వసూళ్లకు పాల్పడుతున్నారని హేళన చేశారు.అన్ని రాష్ట్రాల్లో నీటి సరఫరాలకు ఎలాగూ ప్రభుత్వం పన్నులు వసూలు చేస్తుందో రానురాను గాలిని పీల్చుకోవడానికి కూడా పనులు వసూలు చేసే స్థాయికి ప్రభుత్వాలు పిచ్చి పైశాచికంగా మారబోయే ఆస్కారం లేకపోలేదన్నారు.పేదలపై పెంచుతున్న పనుల బారంలో వందలాది వేలాది లక్షలాది కోట్లాది కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు.పేదవాడికి సహాయ పడలేని ప్రభుత్వాలు దేశంలోని గొప్పతనాలను రాష్ట్రాల్లోని గొప్పతనాలను వర్ణించుకుంటూ రాష్ట్రాల మధ్య దేశాల మధ్య వ్యత్యాసపు పరిపాలనను సరిచూసుకుంటూ పూట గడుపుతూ కాలాన్ని దాటవేస్తున్నారని అన్నారు.పేదవాడిపై పన్నుల భారాన్ని పెంచే ప్రభుత్వాలు టన్నులకొద్దీ వెన్నుపోటు భారాన్ని పెంచి పోషిస్తుందని తెలిపారు.

# రాయపర్తిలో బెల్ట్ మద్యం రాజ్యం !

**సిండికేట్‌గా మారిన వైన్ షాపులు**
**బెల్ట్ షాపుల వల్ల యువత జీవితం నాశనం...!తల్లిదండ్రుల ఆవేదన...!**
**వైన్ షాప్ ల సిండికేట్ బర్గతం...!**
**అబ్కార్ నిబంధనలు బేఖాతరు**
**గ్రామాలకు స్టిక్కర్ తో మద్యం సరఫరా**
**ప్రశ్నించిన వారిపై భౌతిక దాడులు**
**అబ్కార్ అధికారుల మౌనం ఎందుకు?**
**అధికారులు చర్యలు తీసుకుంటారా లేదా?**

**మార్చి 14 జైభీమ్ ప్రతినిధి: (వరంగల్ /రాయపర్తి)**

వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు బహిరంగంగానే,కొనసాగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల,తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన టెండర్లలో వైన్ షాపులు పొందిన కొందరు నిర్వాహకులు అబ్కార్ నిబంధనలను పూర్తిగా పట్టించుకోకుండా గ్రామాలకు మద్యం సరఫరా చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో బెల్ట్ షాపులు విస్తరిస్తూ యువతను మద్యం వ్యసనానికి గురి చేస్తున్నాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది. కొందరు వైన్ షాప్ నిర్వాహకులు పరస్పరం సిండికేట్‌గా ఏర్పడి తమ షాపుల స్టిక్కర్‌లతో మద్యం సరఫరా చేస్తూ గ్రామాల్లో విక్రయాలు జరిపిస్తున్నట్లు సమాచారం. గ్రామాల్లో నడుస్తున్న బెల్ట్ షాపుల్లో అదే స్టిక్కర్ ఉన్న మద్యం మాత్రమే అమ్మాలని ఒత్తిడి తెస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇతర షాపుల మద్యం విక్రయిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని బెదిరింపులు చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.

**ప్రశ్నించిన వారిపై దాడుల ఆరోపణలు**

ఈ వ్యవహారాన్ని ప్రశ్నించిన కొందరు వ్యక్తులపై భౌతిక దాడులు జరిగినట్లు సమాచారం. "మాకు అధికారుల అండదండలు ఉన్నాయి... ఎవరూ ఏమీ చేయలేరు" అంటూ నిర్వాహకులు బెదిరింపులకు దిగుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీంతో గ్రామాల్లో భయాందోళన వాతావరణం నెలకొంది.

**యువత భవిష్యత్తుపై ఆందోళన**

గ్రామాల్లో మద్యం సులభంగా అందుబాటులోకి రావడంతో యువతలో చదువుపై నిర్లక్ష్యం పెరుగుతోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకూ బెల్ట్ షాపులు పెరుగుతుండటంతో యువత పెడదారిలో పడుతున్నారని గ్రామ పెద్దలు చెబుతున్నారు. ఈ పరిస్థితి కొనసాగితే గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక సమస్యలు మరింత పెరిగే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

**అబ్కార్ శాఖ మౌనం ఎందుకు..?**

అక్రమ మద్యం విక్రయాలను అరికట్టాల్సిన అబ్కార్ శాఖ అధికారులు మాత్రం మౌనంగా ఉండటంపై ప్రజలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. బెల్ట్ షాపుల వ్యవస్థపై ప్రత్యేక దాడులు నిర్వహించి అక్రమ మద్యం సరఫరాను వెంటనే

**నిలిపివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.**

రాయపర్తి మండలంలో కొనసాగుతున్న ఈ సిండికేట్ వ్యవహారంపై అధికారులు చర్యలు తీసుకుంటారా? లేక మౌనంగా చూస్తారా? అన్నది ఇప్పుడు ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.







# కో"లా"నా మజాకా..

**కాకతీయ యూనివర్సిటీ 14 / జై భీమ్ డెస్క్ :**

కేయూలో ప్రతిష్టాత్మకమైన విభాగంగా పిలువ పడే సెనేట్ అకాడమిక్ విభాగానికి అసిస్టెంట్ రిజిస్ట్రార్ గా విధులు నిర్వహిస్తున్న కోలా శంకర్ లా కోర్సు కు సంబంధించిన హాల్ టికెట్ నంబరు 00391210 ప్రకారము మూడు సంవత్సరాల కోర్సును చదువుటకు 1992- 93 సంవత్సరానికి గాను అడ్మిషన్ పొందుకొని విద్య కోర్సు పూర్తికాకుండానే మధ్యలో నిలుపుదల చేసి కాకతీయ యూనివర్సిటీలో అధికారికంగా ఉద్యోగంలో చేరిన విషయము విధితమే ఇలా ఉండగా రిజస్ట్రార్ ఎల్ ఎన్ నెంబర్ 86/బి3/కేయూ/2025, తేదీ 16 /6 /2025న లా కళాశాల ప్రిన్సిపాల్ కు సుమారు 34 సంవత్సరాల తర్వాత తిరిగి కోర్సులు చదువుటకు కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ చే లేఖ వ్రాయించడం జరిగింది. తేదీ 8/5/2025న కేయూ రిజిస్ట్రార్ కు ఏ ఆర్ కోలా శంకర్ వ్యక్తిగతంగా అప్లికేషన్ పెట్టుకున్నాడు అందులో భాగంగా మూడు సంవత్సరాల కోర్సును ఆరు సంవత్సరాలలో పూర్తి చేయవలసి ఉంటుండగా ప్రభుత్వ ఉద్యోగికి రెగ్యులర్ కోర్స్ మినహాయిస్తే పార్ట్ టైం కోర్సు చేసుకోవడానికి ఎలాంటి అవకాశాలుగాని అనుమతులు గాని లేవు అని తెలిసినప్పటికీ ఒకవైపు అసిస్టెంట్ రిజిస్ట్రార్ గా విధులు నిర్వహించుకుంటూనే వారికి రెగ్యులర్ కోర్సులో బ్యాక్లాగ్ పరీక్షలు రాసుకోవడానికి తన ఫైల్ తానే పెట్టుకొని కోర్సు పూర్తి అయ్యాక వ్రాసుకోవాల్సిన బ్యాక్లాగ్లను ఫైనలియర్ మిగిలి ఉండగానే బ్యాక్లాగ్ అనుమతి పొందడం ప్రభుత్వ ఉద్యోగిగా విశ్వవిద్యాలయ నియమాలకు పూర్తి విరుద్ధమని తెలిసినప్పటికీ వీసీ,రిజిస్ట్రార్ లాంటి ఉన్నతమైన అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి స్టాండింగ్ కమిటీలో అనుమతులు పొందుకున్నానని ఏకంగా రిజిస్ట్రార్ ఆచార్య. వి. రామచంద్రంతో లా కళాశాల ప్రిన్సిపాల్ కి సిఫార్సు చేయించడం విశ్వవిద్యాలయ చరిత్రలో విద్యా నియమాలకు తూట్లు పొడిచినట్లుగా ఉందని విద్యార్థులు క్షేత్రస్థాయిలో విమర్శిస్తున్నారు. తక్షణమే నియమాలకు విరుద్ధంగా తీసిన ఆర్డర్ను రద్దు పరుస్తూ 34 సంవత్సరాల తర్వాత ల్యాప్స్ అయినా అడ్మిషన్ వెలుగులోకి తీసుకువచ్చి తప్పులకు పాల్పడడం జరిగినట్లుగా భావిస్తూ విద్యార్థుల మనోభావాలు దెబ్బతినకుండా తక్షణమే అడ్మిషన్ తొలగించి విశ్వవిద్యాలయ అధికారులు నిజాయితీని చాటుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి లేనిపక్షంలో తదుపరి జరగబోయే ఉద్యమాలకు తప్పుడు అడ్మిషన్ వెలుగులోకి తెచ్చిన అధికారులు పూర్తి బాధ్యత వహించవలసి వస్తుందని హెచ్చరిస్తున్నారు. అధికారిగా తన ఫైల్ తానే పెట్టుకోవడం కాకుండా కాకతీయ యూనివర్సిటీలో ప్రొఫెషనల్ కోర్సు కు సంబంధించిన అడ్మిషన్లలో మేనేజ్మెంట్ కోటాకు చెందిన అడ్మిషన్ల వెరిఫికేషన్ ప్రక్రియను కొనసాగించిన అకాడమిక్ సేనేట్ కు సంబంధించిన విచారణ ఆధారాలను గత ఐదు సంవత్సరాల లిస్టును కేయూ వెబ్సైట్లో పెట్టాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. ఇంజనీరింగ్, ఫార్మసీ, బిఎడ్ ,ఎంబీఏ , ఎంసీఏ , లా , ఎంఈడి కోర్సులకు సంబంధించిన మేనేజ్మెంట్ సీట్లలో పలు అవకతవకలు జరిగాయని వాటిపై క్షేత్రస్థాయి విచారణ జరిపి నిజా నిజాలను నివృత్తి పరచవలసిన బాధ్యత విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులపై ఉందని విద్యార్థులు గుర్తుచేశారు. ఇప్పటి వరకు ఏఆర్ కోల శంకర్ హయాములో జరిగిన టైమ్ బార్ అనుమతుల వివరాలను అప్లికేషన్స్ తో సహా విచారణ జరపాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.స్టాండింగ్ కమిటీ ఏ ఆర్ కోల.శంకర్ కు దాసోహమైనట్లుగా కనిపిస్తుంది.ఇట్టి ప్రత్యేకమైన అడ్మిషన్ను ఈసీలో గాని విద్యా కార్యదర్శి గాని తెలియకుండా ఇంత రహస్యంగా ఎందుకు అనుమతులు ఇచ్చారు అనేది పూర్తి ప్రశ్నార్థకంగా మారిపోయింది. చాలా అనుమతులలో అందరికీ కొరివి పెట్టే కోల.శంకర్ కొందరికే ప్రత్యేకమైన అనుమతులు ఇచ్చినట్లుగా పలు విధాలుగా అభియోగాలు ఉన్నందున టైం బార్ అనుమతులతో పాటు యూనివర్సిటీల ధ్రువపత్రాలకు చెందిన సమానత్వపు గుర్తింపు లను పరిశీలించి విచారణ జరుపుతూ గత ఐదు సంవత్సరాలుగా ఇవ్వబడిన అనుమతుల పట్ల క్షేత్రస్థాయి విచారణ జరపాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం ఏఆర్ కోల.శంకర్ చదువుకుంటున్న అడ్మిషన్ ఆధారంగా ఒకవేళ పర్మిషన్ పొందుకున్నప్పటికీ ప్రతి పేపర్ కు 5000 చొప్పున రుసుం చెల్లిస్తూ ఎగ్జామ్ ఫీజు రూపాయలు 2000 ప్రతి పేపర్ కు చెల్లించవలసి ఉంటుండగా చిల్లి గవ్వ కూడా పెనాల్టీ వేయకుండా స్పెషల్ కేసుగా ఎలా అనుమతులు పొందుకున్నాడు అనేది అంతటి ప్రత్యేకత ఎందుకని విద్యార్థులు నిలదీస్తున్నారు. తక్షణమే సెనేట్ అకాడమిక్ విభాగంలో నిర్వహించబడిన అన్ని రకాల విధులపై అధికార దుర్వినియోగం జరిగిందని భావిస్తున్న విద్యార్థుల అభియోగాల దృష్ట్యా క్షేత్రస్థాయి కమిటీ వేసి చర్యలు చేపట్టాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు ఇలాంటి ప్రత్యేక కేసులకు కేవలం ఒక కోల.శంకర్ కే పరిమితం చేసి చాలా సందర్భాలలో విద్యార్థులకు మొండి చేయి చూపించడం వల్ల మధ్యలోనే విద్యను నిలుపుదల చేసుకున్న విద్యార్థులు చాలామంది కలరని గగ్గోలు పెడుతున్నారు అధికారులు తక్షణమే స్పందించి ఏఆర్ కోల.శంకర్ పై సమగ్ర విచారణ చేపట్టాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. జై భీమ్ ప్రతినిధి శ్రీకాంత్ హన్మకొండ ప్రత్యేక కథనం

# ఈనెల 15న ఇందిరాపార్క్ వద్ద జరిగే ఫీజు పోరు దీక్షను విజయవంతం చేయాలి

**ఆరేగంటి నాగరాజు గౌడ్ విద్యార్థి జేఏసీ చైర్మన్, బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్**

(కేయూ జై భీమ్ న్యూస్)

బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఆరేగంటి నాగరాజు గౌడ్ కే యు మొదటి గేటు వద్ద ఫీజు పోరు దీక్ష కరపత్రాన్ని ఆవిష్కరించిన తదనంతరం మాట్లాడుతూ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఈనెల 15 వ తేదీన హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద వేలాది మందితోని ఫీజు పోరు దీక్ష బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది అని తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యార్థి లోకమంతా కూడా చీమలదండు వలే దండుగట్టి ఈ యొక్క ఫీజు పోరు దీక్షను విజయవంతం చేయాలని చెప్పి కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ పక్షాన విద్యార్థుల లోకాన్నికి పిలుపు నిచ్చారు గత నాలుగు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం 7500 కోట్ల రూపాయలను ఫీజు రీయింబర్స్మెంట్ ,స్కాలర్షిప్లను మంజూరు చేయకపోవడం మూలంగా 22 మంది విద్యార్థులు తమ ఫీజులను తట్టుకోలేక ఉన్నత చదువులు చదువుకోలేక చదివిన కళాశాలలో మెమోలు టీసీలు తీసుకోలేక ప్రైవేటు రంగం పెడుతున్నటువంటి ఇబ్బందులకి మానసికంగా కృంగిపోయి వారు చనిపోవడం జరిగింది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పైన ప్రేమని కనబరిచి జరగబోయేటటువంటి బడ్జెట్ సమావేశంలో తక్షణమే ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను విడుదల చేసి విద్యార్థి లోకానికి అండగా నిలవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కోరుతున్నామన్నారు అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ఫీజులు నియంత్రణ చట్టాన్ని తక్షణమే అందుబాటులోకి తీసుకొచ్చి ప్రైవేటు కళాశాలలో ఇష్టం వచ్చినట్టుగా విద్యార్థుల దగ్గర లక్షల రూపాయలను దండుకునే ప్రక్రియకు ముగింపు కల్పించి ఒక పట్టిక రూపంలో ఫీజులను నిర్ణయించి అన్ని కళాశాలలో కూడా ఒకే ఫీజు ఉండేలాగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని పాఠశాలలో కూడా ఇదే రకమైన విధానాన్ని అవలంబించి విద్యార్థి లోకానికి తల్లిదండ్రులకు ఆసరాగా నిలవాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నామన్నారు అదేవిధంగా విద్యారంగం బలపడాలంటే విద్యారంగ సమస్యలు పరిష్కారం కావాలంటే విద్యా శాఖ మంత్రి ఉండాలి కాబట్టి వెంటనే విద్యాశాఖ మంత్రి కూడా విద్యాశాఖకు కేటాయించాలి అని చెప్పి కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ పక్షాన బీసీ విద్యార్థి జేఏసీ పక్షాన రాష్ట్ర ముఖ్యమంత్రిగా కోరుతున్నామన్నారు లేకపోతే మాత్రం అసెంబ్లీని ముట్టడించడానికి వెనుకాడేది లేదని హెచ్చరించారు రాష్ట్ర ముఖ్యమంత్రి గారు అన్న మంత్రివర్గమైన మాకు ప్రగాఢ విశ్వాసము నమ్మకం ఉందని వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్లను విడుదల చేసి విద్యార్థుల పక్షాన ఈ రాష్ట్ర ప్రభుత్వం నిలబడుతుందని ఆకాంక్షిస్తున్నామన్నారు అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని డిగ్రీ కళాశాల నుంచి ఇంటర్మీడియట్ కళాశాల నుంచి విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఫీజు పోరు దిక్ష ను విజయవంతం చేయాలని చెప్పి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో విద్యార్థి చేసి నాయకులు డాక్టర్ తాళ్ళపల్లి నరేష్ గౌడ్ , రీసర్చ్ స్కాలర్స్ కందికొండ తిరుపతి,విష్ణు,శ్రీకాంత్, రమేష్,తిరుపతి, రాజు, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



# మహబూబాబాద్ జిల్లాలో దేవాలయ చోరీ..

**వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లిన దుండగులు**



మహబూబాబాద్, 14 మార్చి 2026(జై భీమ్ న్యూస్)

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఉల్లేపల్లి గ్రామంలోని శ్రీరామాలయంలో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డ ఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. ఆలయంలో ఉన్న విలువైన వెండి ఆభరణాలను దుండగులు అపహరించారు. ఎస్సై కోటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం, శుక్రవారం ఉదయం ఆలయాన్ని శుభ్రం చేయడానికి వచ్చిన మహిళ గుడి తలుపులు తెరిచి ఉండటాన్ని గమనించింది. దీంతో వెంటనే ఆమె ఈ విషయాన్ని ఆలయ అర్చకులకు సమాచారం ఇచ్చింది. అర్చకులు అక్కడికి చేరుకుని పరిశీలించగా ఆలయంలోని కిరీటాలు, వెండి హారతి పళ్లెం సహా కేజీకి పైగా వెండి ఆభరణాలు దొంగిలించబడినట్లు గుర్తించారు. దొంగిలించబడిన వెండి వస్తువుల విలువ సుమారు రూ.3.50 లక్షల వరకు ఉంటుందని పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని చోరీ జరిగిన తీరును పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై కోటేశ్వరరావు వెల్లడించారు.

## పదో తరగతి పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ చాహత్ బాజ్ పాయి





హన్మకొండ, 14 మార్చి 2026(జై భీమ్ న్యూస్)

రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో హనుమకొండ జిల్లాలో పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. పరీక్షల నిర్వహణను పర్యవేక్షించేందుకు జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పలు పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. హనుమకొండ లష్కర్ బజార్‌లోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హై స్కూల్, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును సమీక్షించారు. పరీక్షలకు హాజరైన విద్యార్థుల సంఖ్య, పరీక్షా కేంద్రాల్లో చేపట్టిన ఏర్పాట్లు, విధుల్లో ఉన్న సిబ్బంది పనితీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు జరుగుతున్న తరుణంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకున్న చర్యలను కలెక్టర్ పరిశీలించారు. తాగునీటి సౌకర్యం, పరిశుభ్రమైన పరిసరాలు, టాయిలెట్ వసతులు, విద్యార్థులకు అనుకూలమైన వాతావరణం కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును కూడా పరిశీలించి పరీక్షలు పారదర్శకంగా జరిగేలా పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ, పదో తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో కీలకమని, అందువల్ల పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయగలిగేలా అన్ని వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే పరీక్షలను నిష్పక్షపాతంగా, పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఈ తనిఖీల సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్, సంబంధిత అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణలో వంటగ్యాస్ కొరత లేదు: ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

తెలంగాణలో వంటగ్యాస్ కొరత లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజలు గ్యాస్ సిలిండర్ ధరలు పెరుగుతాయని లేదా కొరత ఏర్పడుతుందనే ఆందోళనతో ముందుగానే ఎక్కువగా బుక్ చేసుకుంటున్నారని, దీనితో సాధారణం కంటే రెట్టింపు సిలిండర్లు బుక్ అవుతున్నాయని తెలిపారు. తెలంగాణలో గృహ అవసరాలకు ఎలాంటి వంటగ్యాస్ కొరత లేదని, వాణిజ్య సిలిండర్ల కొరత మాత్రమే ఉందని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈరోజు ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో 810 మంది ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లు ఉన్నారని, ప్రస్తుత పరిస్థితులపై వారితో చర్చించామని మంత్రి తెలిపారు. తెలంగాణలో 1.3 కోట్ల మంది ఎల్పీజీ వినియోగదారులు ఉన్నట్లు వెల్లడించారు. దీపం పథకం కింద 28 లక్షల మంది ఎల్పీజీని వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. గృహ వినియోగదారులు ప్రతి నెల 60 లక్షల సిలిండర్లు ఉపయోగిస్తున్నట్లు చెప్పారు.

# వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య వినతికి కేంద్రం స్పందన

**ధాన్యం రవాణాకు రైల్వే రేక్స్ కేటాయింపు**

న్యూ ఢిల్లీ, మార్చి 14 (జై భీమ్ న్యూస్)



తెలంగాణలో ధాన్యం (ప్యాడి), పత్తి వంటి వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సులభతరం చేయడానికి అవసరమైన "రైల్వే రేక్స్"ను సమృద్ధిగా కేటాయించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య కేంద్ర ప్రభుత్వాన్ని కోరగా, కేంద్రం సానుకూలంగా స్పందించింది. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టు ఎంపీ డా. కడియం కావ్యకు లేఖ రాస్తూ రైల్వే రేక్స్ సమృద్ధిగా కేటాయిస్తామని హామీ ఇచ్చారు. లోక్‌సభలో రూల్ 377 కింద 2025 డిసెంబర్ 9న ఎంపీ డా. కడియం కావ్య ఈ అంశాన్ని ప్రస్తావించారు. తెలంగాణలో ధాన్యం, పత్తి వంటి వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు అదనపు రైల్వే రేక్స్ అందించాలని ఆమె కేంద్రాన్ని కోరారు. దీనికి స్పందిస్తూ కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి మార్చి 6న లేఖ ద్వారా వివరణ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వాలు, భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) సమర్పించే అవసరాల ఆధారంగా ఆహార ధాన్యాలు మరియు వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు రైల్వే రేక్స్ కేటాయిస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రతిరోజూ అవసరాలు, రైల్వే బోగీల లభ్యత, రైల్వే మార్గాల సామర్థ్యం మరియు నిర్వహణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని కేటాయింపులు జరుగుతున్నాయని వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2026 జనవరి వరకు తెలంగాణలో భారత ఆహార సంస్థ ద్వారా సుమారు 3.59 మిలియన్ టన్నుల ధాన్యం (దాదాపు 1,329 రైల్వే రేక్స్) లోడింగ్ జరిగినట్లు మంత్రి వెల్లడించారు. ధాన్యం సహా ఆహార ధాన్యాల రవాణా నిరంతరంగా సాగేందుకు రోజువారీగా రైల్వే రేక్స్ అందిస్తున్నామని స్పష్టం చేశారు. వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు భారతీయ రైల్వేలు కట్టుబడి ఉన్నాయని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. రైతుల పంటల రవాణా వేగవంతంగా జరిగేందుకు ఈ చర్యలు ఎంతగానో దోహదపడతాయని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య తెలిపారు.

# రైల్వే జేఏసీ నిరసనకు మాల మహానాడు మద్దతు

**అంకేశ్వరపు రాంచందర్ రావు గ్రేటర్ వరంగల్ మాల మహానాడు అధ్యక్షులు**

హన్మకొండ, 14 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)



అయోధ్యపురంలో నిర్వహించనున్న రైల్వే జేఏసీ (జాయింట్ యాక్షన్ కమిటీ) ఆధ్వర్యంలోని నిరసన కార్యక్రమానికి గ్రేటర్ వరంగల్ మాల మహానాడు పూర్తి మద్దతు ప్రకటించినట్లు ఆ సంఘం అధ్యక్షుడు అంకేశ్వరపు రామచందర్ రావు తెలిపారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు భూములు కోల్పోయిన భూనిర్వాసితులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఈ నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. భూములు కోల్పోయిన కుటుంబాలకు తగిన పరిహారం అందించడంతో పాటు, ప్రతి కుటుంబంలో కనీసం ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా లోకల్ కోటాలో రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. రైల్వే అభివృద్ధి నేపథ్యంలో కాజీపేట రైల్వే స్టేషన్‌ను ప్రత్యేక రైల్వే డివిజన్‌గా ప్రకటించాలని కూడా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారానికి అయోధ్యపురంలో చేపట్టనున్న రైల్వే జేఏసీ నిరసన కార్యక్రమానికి గ్రేటర్ వరంగల్ మాల మహానాడు సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు అంకేశ్వరపు రామచందర్ రావు స్పష్టం చేశారు. భూనిర్వాసితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి సామాజిక సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలపాలని ఆయన పిలుపునిచ్చారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా / నర్సంపేట, 14 మార్చి 2026(జై భీమ్ న్యూస్)

జిల్లాలో పదవ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా, ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం వరంగల్ జిల్లా నర్సంపేటలోని జెడ్పిహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయా లేదా అన్న విషయాన్ని తెలుసుకొని, పరీక్షా కేంద్రంలో కల్పించిన కనీస మౌలిక సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీరు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. అలాగే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పరీక్షల పర్యవేక్షణకు నియమించిన సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, పరీక్షా కేంద్రాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్లను లోపలికి అనుమతించవద్దని స్పష్టం చేశారు. చీఫ్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో పరీక్షా విధుల్లో ఉన్న సిబ్బంది, వైద్య శిబిర సిబ్బందితో సహా ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి మాత్రమే కేంద్రంలోకి అనుమతించాలని ఆదేశించారు. పరీక్షలు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పరీక్షలను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీల సందర్భంగా కలెక్టర్ వెంట చీఫ్ సూపరింటెండెంట్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రీ-లాంచ్ మోసం: భారతి బిల్డర్స్‌పై రెరా కొరడా.. డబ్బు వాపసు చేయాలని ఆదేశం

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

నిబంధనలను ఉల్లంఘించి ప్రీ-లాంచ్ స్కీమ్ పేరుతో కొనుగోలుదారుల నుంచి డబ్బులు వసూలు చేసిన భారతి బిల్డర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌పై తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (౦+ =జు=ూ) కఠిన చర్యలు తీసుకుంది. ఆ సంస్థకు మొత్తం రూ. 4.74 కోట్ల భారీ జరిమానా విధించడంతో పాటు, దానిని 'డిఫాల్టర్ ప్రమోటర్'గా ప్రకటించింది. బాధితులకు 60 రోజుల్లో వడ్డీతో సహా పూర్తి మొత్తాన్ని తిరిగి చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కొంపల్లిలోని 'భారతీ లేక్ వ్యూ అపార్ట్‌మెంట్స్' ప్రాజెక్టుకు సంబంధించి పలువురు కొనుగోలుదారులు రెరాకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన అథారిటీ, బిల్డర్ తీరును తీవ్రంగా తప్పుబట్టింది. 2021లో ప్రీ-లాంచ్ ఆఫర్ల ద్వారా కొనుగోలుదారుల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసిన భారతి బిల్డర్స్, 24 నెలల్లో ప్రాజెక్టు పూర్తి చేస్తామని హామీ ఇచ్చింది. అయితే, రెరా రిజిస్ట్రేషన్ గానీ, ఇతర చట్టబద్ధమైన అనుమతులు గానీ లేకుండానే నిధులు సేకరించి, ఇంతవరకు ఎలాంటి నిర్మాణ పనులు చేపట్టకపోవడంపై రెరా ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రాజెక్టు పూర్తయ్యే సూచనలు కనిపించకపోవడంతో, కొనుగోలుదారులు అందులో కొనసాగాల్సిన అవసరం లేదని అథారిటీ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, బాధితులు చెల్లించిన పూర్తి మొత్తాన్ని వడ్డీతో కలిపి 60 రోజుల్లోగా వాపసు చేయాలని ఆదేశించింది. ఈ ప్రాజెక్టులో భాగస్వామి అయిన 'శ్రీ భారతి' అనే మరో సంస్థను కూడా ప్రమోటర్‌గా పరిగణిస్తూ, రెండు సంస్థలూ ఉమ్మడిగా ఈ బాధ్యత వహించాలని తీర్పునిచ్చింది. నిబంధనలు ఉల్లంఘించినందుకు గాను భారతి బిల్డర్స్‌పై కొత్తగా రూ. 3.55 కోట్లు జరిమానా విధించింది. గతంలో ఇదే తరహా ఉల్లంఘనలకు విధించిన రూ. 1.18 కోట్ల జరిమానాకు ఇది అదనమని రెరా పేర్కొంది. ఈ సందర్భంగా రెరా ప్రజలకు కీలక సూచనలు చేసింది. రెరా రిజిస్ట్రేషన్ లేని ప్రాజెక్టులలో 'ప్రీ-లాంచ్' ఆఫర్లు చట్టవిరుద్ధమని, అలాంటి పథకాలలో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దని హెచ్చరించింది.

# మహా నిరసన దీక్షకు కేవిపీఎస్ సంపూర్ణ మద్దతు

**మార్చి 15న జరుగు నిరసన దీక్షను జయప్రదం చేయండి**
**ఉద్యోగాలు సాధించేవరకు పోరాడుదాం**
**కెవిపిఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ పిలుపు**

**(కాజీపేట జై భీమ్ న్యూస్)**

ఈరోజు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) కాజీపేట మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షులు గడ్డం అశోక్ అధ్యక్షతన కాజీపేటలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని రాజకీయ పార్టీలు ముఖ్యంగా కమ్యూనిస్టు పార్టీలు వివిధ, ప్రజా సంఘాలు, రైల్వే జేఏసీ కలిసి అనేక ఉమ్మడి పోరాటాలు నిర్వహించాయని, ఒంటరిగా కూడా అనేక ప్రజా సంఘాలు కమ్యూనిస్టు పార్టీ సిపిఎం ఆధ్వర్యంలో గత రెండు నెలల నుండి అనేక రూపాల్లో పోరాటాలు నిర్వహించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చూపుతున్నాయని ఈ ప్రభుత్వాల మోసపూరిత విధానాలను కాజీపేట ప్రాంత ప్రజలందరూ ఐక్యంగా ఖండించాలని పిలుపునిచ్చారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణంలో భూములు కోల్పోయిన 114 మంది అయోధ్య పురం రైతులకు కుటుంబానికి ఒక ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వాలు అమలు చేయడంలో విఫలం చెందాయని



అందుకే అక్కడి రైతులు ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చాలని కుటుంబాలతో సహా పోరాటాలు చేస్తున్నారని రైతుల పొట్ట కొట్టిన ఏ ప్రభుత్వం కూడా బతికి బట్ట కట్టలేదని ఇది చరిత్ర చెప్పిన సాక్ష్యం అన్నారు, కోచ్ ఫ్యాక్టరీలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, రైల్వేలో అప్రెంటిస్ చేసిన వారికి మొదటి ప్రాధాన్యతగా ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని, అయోధ్య పురం రైతులకు ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం నెరవేర్చి తక్షణమే వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, అలాగే రైల్వే డివిజన్ గా కాజీపేట ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఉద్యోగాలు సాధించేందుకు జరిగే పోరాటంలో కెవిపిఎస్ హనుమకొండ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ రేపు జరగబోయే మహా నిరసన దీక్షలో ప్రత్యక్షంగా కెవిపిఎస్ నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొంటుందని అలాగే జిల్లాలోని వివిధ సామాజిక, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు రైల్వే జేఏసీ సహకారంతో నిర్వహిస్తున్న ఈ మహా నిరసన దీక్షలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు, ఈ సమావేశంలో కేవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, నాయకులు కాదాసీ రామస్వామి, నరేష్, మమత తదితరులు పాల్గొన్నారు. ఇట్లు గడ్డం అశోక్, కెవిపిఎస్ కాజీపేట మండల అధ్యక్షులు ౘ జిల్లా సహాయ కార్యదర్శి, 9292252381.

## రోగాల నిర్ధారణలో ల్యాబ్ టెక్నీషియన్‌ల సేవలు అమూల్యం

**డాక్టర్ సోమశేఖర్ హాస్పిటల్‌లో ఘన సన్మానం**



**హాసన్ పర్తి, 14 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

రోగులను ఖచ్చితంగా గుర్తించి సరైన చికిత్స అందించడంలో ల్యాబ్ టెక్నీషియన్‌ల పాత్ర ఎంతో కీలకమని వైద్య నిపుణులు తెలిపారు. సమాజ ఆరోగ్య పరిరక్షణలో వారు అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ల్యాబ్ టెక్నీషియన్‌ల సేవలను గుర్తిస్తూ స్థానిక డాక్టర్ సోమశేఖర్ హాస్పిటల్‌లో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. అజిత్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి మనిషికి ఏ రోగం ఉందో గుర్తించడం వైద్య చికిత్సలో అత్యంత ముఖ్యమైన దశ అని అన్నారు. ఆ ప్రక్రియలో ల్యాబ్ టెక్నీషియన్‌లు అత్యంత బాధ్యతతో పనిచేస్తూ వైద్యులకు సరైన నివేదికలు అందిస్తారని తెలిపారు. వారి కృషి వల్లే అనేక మంది రోగులకు సమయానికి చికిత్స అందుతూ ప్రాణాలు రక్షించబడుతున్నాయని కొనియాడారు. ఈ సందర్భంగా బి. శ్రీనివాస్, కె. శేఖర్, ఎన్. సుదీర్, సిహెచ్. శ్రీనివాస్ లను ప్రత్యేకంగా సన్మానించి వారి సేవలను అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఎ. శాంతి కిరణ్ మాట్లాడుతూ, ఆరోగ్య సేవల్లో ల్యాబ్ టెక్నీషియన్‌లు ముఖ్యమైన భాగస్వాములని, వారి కృషిని సమాజం గుర్తించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఎం. కుమార్, సెక్రటరీ ఎం. అశోక్, కోశాధికారి ఈ. పెద్దిరెడ్డి, ముఖ్య సలహాదారుడు ఈ. కృపాకర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో సాగి, ల్యాబ్ టెక్నీషియన్‌ల సేవలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నాగారం-రాంపల్లి కాలనీల్లో దోమల బీభత్సం

**జీహెచ్ఎంసీ నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం**
**తక్షణ చర్యలు కోరిన ప్రజలు**







**హైద్రాబాద్, మార్చి 14 (జై భీమ్ న్యూస్)**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలోని సికింద్రాబాద్ నాగారం--రాంపల్లి ప్రాంతంలోని సత్యనారాయణ కాలనీ, ఓం సాయి కాలనీల్లో దోమల విపరీత పెరుగుదల స్థానిక ప్రజలను తీవ్రంగా వేధిస్తోంది. సాయంత్రం అయ్యే సరికి దోమల దాడి ఎక్కువగా ఉండటంతో ప్రజలు ఇళ్ల బయటకు రావడానికి కూడా భయపడే పరిస్థితి నెలకొంది. ప్రత్యేకంగా చిన్నపిల్లలు, వృద్ధులు రాత్రివేళల్లో నిద్రపోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాలనీ వాసులు వాపోతున్నారు. కాలనీలో పలుచోట్ల నిల్వ నీరు నిలిచిపోవడం, డ్రైనేజీలు సక్రమంగా శుభ్రం చేయకపోవడం, చెత్త పేరుకుపోవడం వంటి కారణాలతో దోమలు విపరీతంగా పెరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. అయితే గత కొంతకాలంగా మున్సిపల్ అధికారులు ఫాగింగ్, దోమల నివారణ మందు పిచికారీ వంటి చర్యలు చేపట్టకపోవడం వల్ల సమస్య మరింత తీవ్రమైందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు వంటి ప్రమాదకర వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించి డ్రైనేజీలను శుభ్రం చేయడం, నిల్వ నీటిని తొలగించడం, క్రమం తప్పకుండా ఫాగింగ్ కార్యక్రమాలు చేపట్టాలని కాలనీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని జీహెచ్ఎంసీ కమిషనర్ తక్షణమే స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు విజ్ఞప్తి చేశారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి, సంబంధిత ఉన్నతాధికారులు కూడా ఈ సమస్యపై దృష్టి సారించి వెంటనే దోమల నివారణ చర్యలు చేపట్టేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటే కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు త్వరగా పరిష్కారం లభిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఉప్పల్ పీహెచ్‌సీలో స్పెషలిస్ట్ వైద్య శిబిరం ప్రారంభం

**ప్రజలు వైద్య నిపుణుల సేవలను వినియోగించుకోవాలి : డీఎంహెచ్ఓ అప్పయ్య**





**హన్మకొండ, 14 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం"లో భాగంగా ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్పెషలిస్ట్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఉప్పల్ సర్పంచ్ రమ నాగరాజు, ఉప సర్పంచ్ సిద్దార్థ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ ఏ. అప్పయ్య కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు, జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లాలో ఇప్పటివరకు ఏడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మార్చి 6వ తేదీ నుంచి స్పెషలిస్ట్ వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంజీఎం ఆసుపత్రి నుండి వచ్చిన ఆరు మంది నిపుణ వైద్యులు ఇప్పటివరకు 1,597 మంది రోగులను పరీక్షించారని వెల్లడించారు. వీరిలో 132 మందిని మరింత వైద్యం కోసం ఎంజీఎం ఆసుపత్రి, జీఎంహెచ్‌కు పంపినట్లు తెలిపారు. అందువల్ల ఉప్పల్ పీహెచ్‌సీ పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని వైద్య సేవలు పొందాలని కోరారు. ఉప్పల్ సర్పంచ్ రమ నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ముందస్తు పరీక్షలు చేయించుకోవాలని, ఒకవేళ వ్యాధులు గుర్తించినా ప్రభుత్వం తగిన చికిత్స అందిస్తుందని తెలిపారు. ఉపసర్పంచ్ సిద్దార్థ మాట్లాడుతూ ఇటువంటి ఆరోగ్య శిబిరాలు ఏ ప్రభుత్వం నిర్వహించినా ప్రజలు చురుకుగా పాల్గొని సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం ఆసుపత్రి నిపుణ వైద్యులు, పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ రేనుక, డాక్టర్ సంయుక్త, డాక్టర్ సర్వేశం, హెల్త్ సూపర్వైజర్ కనకలక్ష్మి, ప్రభాకర్, ఫార్మసిస్ట్ సుచరిత, స్టాఫ్ నర్స్ సరిత, ల్యాబ్ టెక్నీషియన్ సురేష్, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## బండి సంజయ్ పాదయాత్రలో... డ్రోన్ తగిలి తేనెటీగల దాడి

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పాదయాత్ర సందర్భంగా తేనెటీగలు దాడి చేశాయి. 'అంజన్న ఆశీర్వాద యాత్ర' పేరిట కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు చేపట్టిన పాదయాత్రలో బీజేపీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. రామడుగు మండలం కోన్‌రావుపేట సమీపంలో పాదయాత్ర దృశ్యాలను చిత్రీకరించేందుకు పలువురు అభిమానులు డ్రోన్ ఎగురవేశారు. అది పక్కనే ఉన్న చెట్టుకు ఉన్న తేనెతుట్టెకు తగిలింది. దీంతో తేనెటీగలు లేచి, పలువురు కార్యకర్తలపై దాడి చేశాయి. తేనెటీగల దాడితో కార్యకర్తలు భయాందోళనకు గురయ్యారు. తేనెటీగలు నలుగురు కార్యకర్తలపై దాడి చేశాయి. అప్రమత్తమైన బండి సంజయ్, ఆయన సిబ్బంది వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో పాదయాత్రకు కొద్దిసేపు అంతరాయం ఏర్పడింది. అనంతరం వైద్యులు బండి సంజయ్‌కి రొటీన్ వైద్య పరీక్షలు చేశారు.

## విశ్రాంత ఆచార్యులు, మాజీ వైస్ చాన్సలర్ ఆచార్య ఎన్. లింగమూర్తి కన్నుమూత



**(హనుమకొండ జై భీమ్ న్యూస్)**


కాకతీయ విశ్వవిద్యాలయం ఎకనమిక్స్ విభాగానికి చెందిన విశ్రాంత ఆచార్యులు, మాజీ వైస్ చాన్సలర్ ఆచార్య ఎన్. లింగమూర్తి (75), శనివారం (14 మార్చి 2026) మధ్యాహ్నం 12.30 గంటలకు హనుమకొండలోని భీమారం వద్ద ఉన్న తన స్వగృహంలో కన్నుమూశారు. గత కొద్ది నెలలుగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆచార్య లింగమూర్తి గారు నవంబర్ 2007 నుండి నవంబర్ 2010 వరకు కాకతీయ విశ్వవిద్యాలయ 10వ వైస్ చాన్సలర్‌గా సేవలందించారు. తన విద్యా సేవల్లో భాగంగా విశ్వవిద్యాలయంలో క్యాంపస్ కళాశాల ప్రిన్సిపల్‌గా, యూజీసీ యూనిట్ సమన్వయాధికారిగా, దూర విద్యా కేంద్ర సంచాలకుడిగా, ఎకనమిక్స్ విభాగాధిపతిగా, సోషల్ సైన్సెస్ విభాగాల డీన్‌గా, పరీక్షల నియంత్రణ అధికారిగా, అలాగే ఖమ్మం పీజీ కళాశాల ప్రిన్సిపల్‌గా వివిధ హోదాల్లో పనిచేశారు. 2011 సంవత్సరంలో ఆయన ఉద్యోగ విరమణ చేశారు.ఆయన మృతిపై కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, విశ్రాంత ఉద్యోగుల సంఘ ప్రతినిధులు ఆచార్య ఏ. సదానందం, ఆచార్య సురేష్ లాల్, ఆచార్య రవీందర్, ఆచార్య సమ్మయ్య, ఆచార్య వెంకటనారాయణ, ఆచార్య నరసింహ చారి, ఆచార్య పి. శ్రీనివాస రావు, మాజీ రిజిస్ట్రార్ ఆచార్య ఏ. శంకరయ్య, ఆచార్య ఏం. సారంగపాణి తో పాటు పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.ఆచార్య లింగమూర్తి గారికి భార్యతో పాటు ఐదుగురు కుమార్తెలు ఉన్నారు. ఆయన అంత్యక్రియలు మార్చి 15 (ఆదివారం) ఉదయం 11.00 గంటలకు హనుమకొండలోని పోచమ్మకుంట వద్ద నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఆయిల్ పామ్ పంట వేయండి...

**మార్కెట్ సమస్య లేదు: మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

రైతులు ధైర్యంగా ఆయిల్ పామ్ పంట వేయాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఈ పంటకు నీటి సమస్య, మార్కెట్ సమస్య లేదని అన్నారు. అన్ని విధాలా రైతులకు లాభాలు ఇచ్చే పంట ఆయిల్ పామ్ అని వెల్లడించారు. సిద్దిపేట, జనగామ జిల్లాలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని మరో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. రైతులకు పెట్టుబడి, ఎరువులు అన్నీ అందిస్తున్నామని తెలిపారు. తాను మంత్రిగా వచ్చిన సమయానికి ఆయిల్ పామ్ టన్ను రూ.12 వేలు ఉండేదని, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి టన్ను ధర రూ.20 వేలకు పైగా పెంచామని చెప్పారు. నర్మెట్టలో త్వరలో రైతు మేళా నిర్వహిస్తామని అన్నారు.



# పశ్చిమ నియోజకవర్గంలో రూ.2.14 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం : ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి





## పశ్చిమ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ముందువరుసలో నిలుపుతాం : ఎమ్మెల్యే నాయిని..

**హన్మకొండ / జై భీమ్ న్యూస్ :**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే ముందువరుసలో నిలిపేందుకు కట్టుబడి ఉన్నామని పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ప్రజా సమస్యలను చూసి తప్పించుకునే పరిస్థితి లేదని, సమస్య ఉన్న ప్రతి ప్రాంతాన్ని స్వయంగా పర్యటించి పరిష్కారం చూపడం తమ బాధ్యత అని స్పష్టం చేశారు.

నియోజకవర్గంలోని పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. 61వ డివిజన్‌లో రూ.13 లక్షలతో సిద్ధార్థ నగర్ కమ్యూనిటీ హాల్‌లో డైనింగ్ హాల్ నిర్మాణం, డాక్టర్స్ కాలనీలో రూ.65 లక్షలతో పార్క్ ప్రహరీ గోడ నిర్మాణం మరియు మౌలిక వసతుల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అలాగే 57వ డివిజన్‌లో అశోక కాలనీ, గోకుల్ నగర్ ప్రాంతాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణం, ఇంజనీర్స్ కాలనీ, యాస్ పీ ర్ పాఠశాల ఆవరణలో బ్రిడ్జి నిర్మాణ పనులకు కలిపి మొత్తం రూ.2.14 కోట్ల వ్యయంతో శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల్లో స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి పర్యటించిన ఎమ్మెల్యే, ప్రారంభించిన ప్రతి పనిని నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి డివిజన్‌లో అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, అభివృద్ధి విషయంలో రాజకీయాలకు తావు ఇవ్వబోమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయితే వరద సమస్యలు గణనీయంగా తగ్గే అవకాశం ఉందని చెప్పారు. మంచినీటి సరఫరా మెరుగుపరచడానికి సుమారు రూ.500 కోట్లతో పైపులైన్ల ఏర్పాటు చేపడుతున్నామని తెలిపారు. గతంలో నిర్మించిన పాత నీటి ట్యాంకులను తొలగించి ఆధునిక సౌకర్యాలతో కొత్త ట్యాంకుల నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు అమలు అవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి ప్రతి రోజు ప్రజల మధ్యలో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు. రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం అవుతాయని, అభివృద్ధిలో ఎటువంటి బేధాలు ఉండవని స్పష్టం చేశారు. కాలనీల్లో ఉన్న సమస్యలను పరిగణనలోకి తీసుకుని అవసరాన్ని బట్టి ఏబీసీ వికేటగిరీలలో నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఏ పార్టీకి చెందిన కార్పొరేటర్లు ఉన్నా అభివృద్ధి పనులను ఆపే ప్రశ్నే లేదని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా నూకాంబిక ఆలయంలో ప్రత్యేక పూజలు



**అంతర్గాం (రామగుండం) / జై భీమ్ న్యూస్ :**

రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ – మనాలి రాజ్ ఠాకూర్ దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అంతర్గాం మండల కేంద్రంలోని టిటిఎస్ అంతర్గాంలో స్వయంభుగా వెలసిన శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అంతర్గాం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో వేద పండితుల సమక్షంలో ఈ పూజా కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే దంపతుల పేరున ప్రత్యేక అర్చనలు చేసి వారి ఆయురారోగ్యాలు, మరింత ప్రజాసేవ చేయాలని దేవతను ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో రాజ్ ఠాకూర్ -- మనాలి రాజ్ ఠాకూర్ దంపతులు మరింత ప్రజాసేవ చేస్తూ రామగుండం ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.

## యూనివర్సిటీ విద్యా కళాశాలలో (టీచింగ్-లెర్నింగ్ మెటీరియల్) మేళ పోస్టర్ విడుదల



**(వరంగల్ జై భీమ్ న్యూస్)**

వరంగల్: కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని యూనివర్సిటీ విద్యా కళాశాలలో నిర్వహించనున్న (టీచింగ్--లెర్నింగ్ మెటీరియల్) మేళ పోస్టర్‌ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నల్లాని శ్రీనివాస్ విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నల్లాని శ్రీనివాస్ మాట్లాడుతూ, యూనివర్సిటీ విద్యా కళాశాల ఆధ్వర్యంలో టీచింగ్--లెర్నింగ్ మెటీరియల్ మేళను మార్చి 16వ తేదీ సోమవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేళలో బి.ఎడ్., ఎం.ఎడ్. విద్యార్థులు వ్యక్తిగతంగా మరియు జట్లుగా పాల్గొని వినూత్నమైన బోధన--అభ్యాస సామగ్రిని రూపొందించారు. విద్యార్థులు తయారుచేసిన వర్కింగ్ మోడల్స్, డమ్మీ మోడల్స్, నమూనాలు, ఇన్నోవేటివ్ చార్టులు మరియు ఇతర సృజనాత్మక (టీ ల్ ఎం)రూపాలను ఉపాధ్యాయ అధ్యాపకుల మార్గదర్శకత్వంలో సిద్ధం చేసి ప్రదర్శనకు ఉంచనున్నట్లు తెలిపారు. ప్రదర్శనలో ఉన్న మెటీరియల్‌లను స్క్రీనింగ్ కమిటీ మూల్యాంకనం చేసి, ఎంపికైన విద్యార్థులకు విజేతలుగా ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానుండగా, గౌరవ అతిథిగా కె.యు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం, విశిష్ట అతిథిగా యూనివర్సిటీ విద్యా కళాశాల డీన్ ప్రొఫెసర్ ఎన్. రామనాథ్ కిషన్ పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె. వేణుమాధవ్, డాక్టర్ బండి వేణు, డాక్టర్ షమీమ్ సుల్తానా, డాక్టర్ ఎస్.ఎస్. స్వర్ణలత, డాక్టర్ డి. కళ్యాణి, జి. అపర్ణ దేవి, డాక్టర్ మాణిక్యం, పి. శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## బండి రజని కుమార్ మాతృమూర్తి వర్ధంతికి హాజరైన మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్





**హన్మకొండ, 14 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**

వర్ధన్నపేట నియోజకవర్గంలోని హాసన్‌పర్తి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండి రజని కుమార్ మాతృమూర్తి ప్రథమ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన స్మారక కార్యక్రమంలో వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బండి రజని కుమార్ మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ లోటును ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ, బండి రజని కుమార్ మాతృమూర్తి ఎంతో మంచితనంతో, సేవాభావంతో కుటుంబాన్ని ముందుకు నడిపించిన గొప్ప వ్యక్తి అని గుర్తుచేశారు. ఆమె చూపిన విలువలు, ఆశయాలను స్మరించుకుంటూ కుటుంబ సభ్యులు సమాజ సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆమెకు నివాళులర్పించారు.

## జిల్లాలో ఎల్పీజీ సిలిండర్ల కొరత లేదు : కలెక్టర్ డా. సత్య శారద

**వరంగల్, 14 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**



జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరా విషయంలో ఎలాంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ఈ మేరకు శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె ఈ విషయాన్ని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ నుంచి అందిన సమాచార ప్రకారం ఎల్పీజీ సిలిండర్ల సరఫరా సాధారణంగానే కొనసాగుతోందని పేర్కొన్నారు. కొంతమంది వినియోగదారులు సిలిండర్ల కొరత ఏర్పడే అవకాశం ఉందనే అపోహతో ముందుగానే ఎల్పీజీ సిలిండర్లు బుక్ చేసుకోవాలని భావిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అయితే ఇది పూర్తిగా నిరాధారమైన అపోహ మాత్రమేనని కలెక్టర్ తెలిపారు. గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ల సరఫరా సగటున 2.5 రోజుల్లోపే వినియోగదారులకు అందుతున్నట్లు చెప్పారు. అందువల్ల ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని సూచించారు. వినియోగదారులు అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేయడం లేదా నిల్వ ఉంచడం అవసరం లేదని, ఎలాంటి అపోహలకు లోనుకాకుండా సాధారణ విధానంలోనే ఎల్పీజీ సిలిండర్ బుకింగ్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కోరారు.

## కమలాపూర్‌లో గ్యాస్ బాట్లింగ్ ప్లాంట్, ఎంజెపి పాఠశాలపై అదనపు కలెక్టర్ రవి ఆకస్మిక తనిఖీ

**హన్మకొండ, 14 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**



హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో ఉన్న ఎల్పిజి గ్యాస్ బాట్లింగ్ ప్లాంట్ యూనిట్‌ను జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్లాంట్‌లో గ్యాస్ నిల్వలు, పంపిణీ విధానం, నిర్వహణకు సంబంధించిన రికార్డులను ఆయన సమగ్రంగా పరిశీలించారు. గ్యాస్ సరఫరా ప్రక్రియ, భద్రతా చర్యలు, పంపిణీ వివరాలపై ప్లాంట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ జిల్లాలో ఎల్పిజి గ్యాస్ కొరత ఏ మాత్రం లేదని స్పష్టం చేశారు. గృహ వినియోగదారులు గ్యాస్ బుకింగ్ చేసిన వెంటనే ఎక్కడా ఇబ్బందులు లేకుండా సిలిండర్లను సరఫరా చేస్తున్నామని తెలిపారు. గ్యాస్ కొరత ఉందని జరుగుతున్న వదంతులను ప్రజలు నమ్మొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. వినియోగదారులకు నిరంతరంగా గ్యాస్ అందేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. తరువాత కమలాపూర్‌లోని మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, కళాశాలను కూడా అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని కిచెన్ షెడ్‌ను పరిశీలించి విద్యార్థులకు వండుతున్న భోజనాల గురించి వివరాలు తెలుసుకున్నారు. వంట గ్యాస్ నిల్వల పరిస్థితి, భోజన పదార్థాల నాణ్యతపై ఆయన ఆరా తీశారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం పరిశుభ్రంగా, నాణ్యతతో ఉండేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, డిటి సదానందం తదితర అధికారులు పాల్గొన్నారు.



# మాజీ డీజీపీ హెచ్‌జే దొరకు అశ్రునయనాలతో వీడ్కోలు

**హైద్రాబాద్, 14 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**



మాజీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) హెచ్‌జే దొరకు పోలీసు అధికారులు, సహచరులు, కుటుంబ సభ్యులు అశ్రునయనాలతో తుది వీడ్కోలు పలికారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శుక్రవారం కన్నుమూశారు. ఈ నేపథ్యంలో శనివారం హైదరాబాద్‌లో అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. హెచ్‌జే దొర మృతదేహాన్ని చివరి చూపు కోసం ప్రజల సందర్శనార్థం ఉంచగా, పెద్ద సంఖ్యలో పోలీసు అధికారులు, సిబ్బంది, స్నేహితులు, శ్రేయోభిలాషులు వచ్చి నివాళులు అర్పించారు. అనంతరం పూర్తి పోలీసు లాంఛనాలతో అంతిమయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు అంతిమయాత్రలో పాల్గొన్నారు. తమకు మార్గదర్శకుడిగా నిలిచిన హెచ్‌జే దొరకు గౌరవ సూచకంగా పలువురు అధికారులు స్వయంగా పాడె మోసి ఆయనపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన అధికారులు హెచ్‌జే దొరను క్రమశిక్షణ, నిబద్ధతకు ప్రతీకగా పేర్కొన్నారు. తన సేవా కాలంలో పోలీసు శాఖ ప్రతిష్టను పెంచేందుకు ఆయన చేసిన కృషి ఎంతో గొప్పదని అన్నారు. కఠిన నిర్ణయాలు తీసుకునే ధైర్యం, సేవా తపన, నిజాయితీతో పనిచేసే అధికారిగా ఆయన పేరు సంపాదించారని కొనియాడారు. పోలీసు శాఖలో పనిచేసిన అనేకమంది అధికారులకు, సిబ్బందికి ఆయన ఆదర్శంగా నిలిచారని, ఆయన మార్గదర్శకత్వం ఎన్నో తరాలకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. అంతిమయాత్రలో పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బంది తీవ్ర భావోద్వేగంతో ఆయనకు కన్నీటి వీడ్కోలు పలికారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem TV

# మహర్షి గోశాలలో పంచగవ్య ఉత్పత్తుల తయారీ శిక్షణ

**జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్**





**హనుమకొండ, మార్చి 14, 2026 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండలోని చింతగట్టు ప్రాంతంలో ఉన్న మహర్షి గోశాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పంచగవ్య ఉత్పత్తుల తయారీపై ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం ఎస్.ఆర్.ఎం. ఫౌండేషన్ సౌజన్యంతో, ట్రస్ట్ అధ్యక్షులు సర్జన రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయ్, ఐఏఎస్ జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గోశాలలు కేవలం గోవులను సంరక్షించి ఆశ్రయం కల్పించే స్థలాలుగా మాత్రమే కాకుండా, వాటి ద్వారా లభించే పాలు, పెరుగు, నెయ్యి, మూత్రం, పేడ వంటి పదార్థాలతో పర్యావరణహిత ఉత్పత్తులు తయారు చేయడం చాలా అభినందనీయమని తెలిపారు. గోవుల నుంచి లభించే ఈ సహజ పదార్థాలతో గణేష్ ప్రతిమలు, ప్రమిదలు, వాషింగ్ పౌడర్, రాఖీలు, ఫ్లోర్ క్లీనర్, దంత మంజన్, కప్పు ధూపాలు వంటి అనేక రకాల ఉత్పత్తులను తయారు చేయవచ్చని తెలిపారు. ఈ విధమైన ఉత్పత్తుల వినియోగం ద్వారా మనం నిత్యం వాడుతున్న రసాయనాలతో కూడిన పదార్థాల నుంచి కొంతవరకు విముక్తి పొందగలమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలకు తన వంతు సహకారం తప్పకుండా అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ శిక్షణ తరగతులకు కడప జిల్లా పొద్దుటూరులోని సురభి గోశాలకు చెందిన కే. దిలీప్ కుమార్ శిక్షణ ఇచ్చారు. తెలంగాణ వ్యాప్తంగా పంచగవ్య ఉత్పత్తుల తయారీలో ఆసక్తి ఉన్న 200 మందికి పైగా ప్రతినిధులు, ముఖ్యంగా మహిళలు ఈ శిబిరంలో పాల్గొన్నారు. ఈ శిక్షణ ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు కలుగుతాయని పాల్గొన్న వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ బి. రాజా రెడ్డి, హసన్‌పర్తి తహసీల్దార్ పూజారి కిరణ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర గోశాల సేవా సమితి రాష్ట్ర సభ్యులు ఆకుతోట రామారావు, మహర్షి గోశాల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు టి. యుగేందర్, కర్నె యాదగిరి, కె. స్వామి నారాయణ, ప్రొఫెసర్ కే. కేశవరావు, డి. కిషన్ రావు, జి. జయ, సలువాల శైలజ, చంచల్ అగర్వాల్, వి. మలహార్ రావు, నాగ నారాయణ తదితరులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఎస్సీ యువతకు ఎలక్ట్రిక్ వాహనాలపై ప్రభుత్వ సబ్సిడీ




**హన్మకొండ, 14 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ ఎస్సీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇండివిడ్యువల్ యూనిట్స్ పథకం కింద ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుకు సబ్సిడీ అందిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ (ఎస్సీ కార్పొరేషన్) ఈడీ ఆర్. బాలరాజు తెలిపారు. ఈ పథకం ద్వారా రెండు చక్రాల ఎలక్ట్రిక్ వాహనాలకు (టూ వీలర్స్) యూనిట్ ధర రూ. 1 లక్ష వరకు ఉండగా, ఈ–ఆటో లేదా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ వాహనాలకు యూనిట్ ధర రూ. 3 లక్షల వరకు ప్రభుత్వం సబ్సిడీ అందించనుంది. ఫుడ్ డెలివరీ, రైడ్ సర్వీసుల్లో పనిచేసే ఎస్సీ యువతకు ఈ పథకం ద్వారా మంచి అవకాశాలు లభిస్తాయని అధికారులు పేర్కొన్నారు. ప్రత్యేకంగా పోలార్ యూనివర్సల్ హబ్ కంట్రోల్ మరియు అగ్రి అలైడ్ కాన్సెప్ట్ ద్వారా రూ. 3 లక్షల నుంచి రూ. 7 లక్షల వరకు ధర కలిగిన వాహనాలను కూడా ఎంపిక చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తాము కోరుకున్న వాహనాన్ని ఎంపిక చేసుకుని దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఈ పథకం కోసం అభ్యర్థుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ. 2 లక్షలు మించకూడదు. వయస్సు 21 నుంచి 50 సంవత్సరాల మధ్య ఉండాలి. డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. దరఖాస్తులు ఈ నెల 17 నుంచి 24 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించబడతాయి. ఆసక్తి గల అభ్యర్థులు ష్ట్రజూం:7/స్త్రశీఎఎఎంఅవష.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ? వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఆన్‌లైన్ నమోదు అనంతరం దరఖాస్తు ప్రతులను కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు తదితర పత్రాలతో కలిసి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం, రూమ్ నెం.ఎస్––5, ఐడీఓసీ, హనుమకొండలో మార్చి 25లోపు సమర్పించాలని తెలిపారు. అర్హులైన ఎస్సీ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్సీ సహకార అభివృద్ధి సంస్థ అధికారులు కోరారు.

# మడిపల్లిలో ఎంఎకెఎల్ కబడ్డీ లీగ్-2026కు శ్రీకారం




**హసన్ పర్తి, 14 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

మడిపల్లి గ్రామంలో యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ఎంకెఎల్ సీజన్––1 కబడ్డీ లీగ్––2026ను ఘనంగా నిర్వహించేందుకు గ్రామ యువకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు నిర్వాహకులు సమాచారం అందించారు. ఈ కబడ్డీ టోర్నమెంట్‌కు సంబంధించి మార్చి 16, 17, 18 తేదీల్లో మ్యాచ్‌లు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీలకు ముందు 15న ఉదయం 9 గంటలకు శివాలయం వద్ద టీమ్‌ల ఎంపిక (డ్రా) నిర్వహించనున్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఆ సమయానికి శివాలయం వద్దకు వచ్చి తమ పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. టీమ్‌ల ఎంపిక అనంతరం అదే రోజు సాయంత్రం 6 గంటలకు తొలి మ్యాచ్ ప్రారంభం కానుంది. గ్రామ యువతతో పాటు పరిసర ప్రాంతాల క్రీడాకారులు కూడా ఈ పోటీల్లో పాల్గొనే అవకాశముందని నిర్వాహకులు తెలిపారు. గ్రామంలో కబడ్డీ క్రీడకు మంచి ఆదరణ ఉండటంతో ఈ పోటీలను ఉత్సాహభరితంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ టోర్నమెంట్‌లో విజేతలకు ఆకర్షణీయమైన నగదు బహుమతులు ప్రకటించారు. మొదటి బహుమతి రూ. 3016, రెండో బహుమతి రూ. 2016గా నిర్ణయించారు. పోటీలు నిష్పక్షపాతంగా జరగనున్నాయని, అంపైర్ తీసుకునే నిర్ణయం తుది నిర్ణయంగా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ప్రత్యేకంగా ఈ పోటీలకు ఎలాంటి వయస్సు పరిమితి (నో ఏజ్ లిమిట్) లేకపోవడం విశేషమని చెప్పారు. కాబట్టి గ్రామ యువతతో పాటు ఆసక్తి గల ఎవరైనా క్రీడాకారులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. మడిపల్లి గ్రామ ప్రజలు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో క్రీడా సంస్కృతి మరింత అభివృద్ధి చెందుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# రాజకీయాలకు అతీతంగా పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**





**వరంగల్, 14 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే ముందువరుసలో నిలిపేందుకు కట్టుబడి ఉన్నామని పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ప్రజా సమస్యలను చూసి తప్పించుకునే పరిస్థితి లేదని, సమస్య ఉన్న ప్రతి ప్రాంతాన్ని స్వయంగా పర్యటించి పరిష్కారం చూపడం తమ బాధ్యత అని స్పష్టం చేశారు. శనివారం నియోజకవర్గంలోని పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. 61వ డివిజన్‌లో రూ. 13 లక్షలతో సిద్ధార్థ నగర్ కమ్యూనిటీ హాల్‌లో డైనింగ్ హాల్ నిర్మాణ పనులు, డాక్టర్స్ కాలనీలో రూ. 65 లక్షలతో పార్క్ ప్రహరీ గోడ నిర్మాణం మరియు ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అలాగే 57వ డివిజన్‌లో అశోక కాలనీ, గోకుల్ నగర్ ప్రాంతాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణం, ఇంజనీర్స్ కాలనీ మరియు ఎస్పీఆర్ పాఠశాల ఆవరణలో బ్రిడ్జి నిర్మాణ పనులకు కలిపి మొత్తం రూ. 2.14 కోట్ల వ్యయంతో శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల్లో స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి పర్యటించిన ఎమ్మెల్యే ప్రారంభించిన ప్రతి పనిని నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి డివిజన్‌లో అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, అభివృద్ధి విషయంలో రాజకీయాలకు తావు ఇవ్వబోమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. నగరంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయితే వరద సమస్యలు గణనీయంగా తగ్గుతాయని పేర్కొన్నారు. మంచినీటి సరఫరా మెరుగుపరచడానికి సుమారు రూ. 500 కోట్లతో పైపులైన్ల ఏర్పాటు చేపడుతున్నామని చెప్పారు. గతంలో నిర్మించిన పాత నీటి ట్యాంకులను తొలగించి ఆధునిక సౌకర్యాలతో కొత్త ట్యాంకుల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు అమలు అవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి ప్రతి రోజు ప్రజల మధ్యలో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు. రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం అవుతాయని, అభివృద్ధిలో ఎటువంటి బేధాలు ఉండవని స్పష్టం చేశారు. కాలనీల్లో ఉన్న సమస్యలను పరిగణనలోకి తీసుకుని అవసరాన్ని బట్టి ఏబీసీ కేటగిరీలలో నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఏ పార్టీకి చెందిన కార్పొరేటర్లు ఉన్నా అభివృద్ధి పనులను ఆపే ప్రశ్నే లేదని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు.

# అత్తింటి వేధింపులపై హ్యూమన్ రైట్స్‌ను ఆశ్రయించిన వివాహిత - పోలీసులకు ఫిర్యాదు



**అశ్వాపురం, మార్చి 14 (జై భీమ్ న్యూస్)**

అత్తింటి వేధింపులకు గురవుతున్నానని ఆరోపిస్తూ కాలవ షర్మిల అనే వివాహిత టీఆర్ హ్యూమన్ రైట్స్ ప్రతినిధులను ఆశ్రయించి తనకు న్యాయం చేయాలని విన్నవించిన ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. శనివారం (14-03-2026) టీఆర్ హ్యూమన్ రైట్స్ ప్రతినిధులను కలిసిన బాధితురాలు కాలవ షర్మిల తన కుటుంబ సమస్యలను వివరంగా తెలియజేశారు. తన భర్త తన చెల్లెలితో అక్రమ సంబంధం పెట్టుకుని తనను తీవ్రంగా వేధిస్తున్నాడని ఆరోపించారు. దీనిని ప్రశ్నించినప్పుడు భర్త తనపై శారీరకంగా, మానసికంగా చిత్రహింసలు చేస్తూ అవమానాలకు గురిచేస్తున్నాడని ఆమె వాపోయారు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యుల దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ స్పందించకుండా భర్తకు మద్దతుగా నిలుస్తూ తనపై అన్యాయం చేస్తున్నారని తెలిపారు. తన అత్తగారు, బావగారు, భర్త మేనత్త కుటుంబ సభ్యులు అందరూ కలిసి తనను ఒత్తిడికి గురిచేస్తూ వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ పరిస్థితుల్లో తనకు ఎక్కడా న్యాయం లభించకపోవడంతో టీఆర్ హ్యూమన్ రైట్స్ ప్రతినిధులను ఆశ్రయించానని బాధితురాలు తెలిపారు. బాధితురాలి విన్నపాన్ని స్వీకరించిన టీఆర్ హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు వెంటనే స్పందించి ఆమెను స్థానిక అశ్వాపురం పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి ఫిర్యాదు చేయించారు. ఈ సందర్భంగా బాధితురాలి ఫిర్యాదుపై సమగ్ర దర్యాప్తు జరిపి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్ హ్యూమన్ రైట్స్ సౌత్ ఇండియా చైర్మన్ మల్లు స్వరూప, సౌత్ ఇండియా సెక్రటరీ బొల్లు ప్రశాంతి, స్టేట్ సెక్రటరీ బొబ్బల సరిత, స్టేట్ వైస్ చైర్మన్ మడకం సమ్మక్క, బీకేజీ జిల్లా వైస్ చైర్మన్ నరాల శైలజ తదితరులు పాల్గొన్నారు. బాధితురాలికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు తెలిపారు.

# గుండెపోటుతో తండ్రి మరణం..

**కన్నీళ్లతో పరీక్షకు కొడుకు..!**



**యాదాద్రి భువనగిరి, జై భీమ్ న్యూస్**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరులో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. కన్నతండ్రి మరణించిన పుట్టెడు దుఃఖంలోనూ తన భవిష్యత్తు కోసం తండ్రి కన్న కలలను నెరవేర్చేందుకు ఒక కుమారుడు పరీక్షా హాలుకు వెళ్లిన ఘటన స్థానికులను కలచివేసింది. మోత్కూరుకు చెందిన ఉపాధ్యాయుడు కూరెళ్ల ఎల్లయ్య (48) శుక్రవారం రాత్రి గుండెపోటుతో కన్నుమూశారు. పదో తరగతి పరీక్షలు ప్రారంభమైన మొదటి రోజే ఈ విపత్తు ఎదురైనా.. కుమారుడు హర్షవర్ధన్ కన్నీళ్లను దిగమింగుకుని పరీక్షకు హాజరయ్యాడు. వివరాల్లోకి వెళితే.. గుండాల మండలం వస్తకొండూరులో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఎల్లయ్యకు శుక్రవారం ఉదయం ఛాతీలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు నల్గొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచన మేరకు హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే ఆయన తుదిశ్వాస విడిచారు. తండ్రి హఠాన్మరణంతో కుటుంబం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయింది. అయితే, శనివారం ప్రారంభమైన పదో తరగతి వార్షిక పరీక్షలను ఎలాగైనా రాయాలని కుటుంబ సభ్యులు, బంధువులు హర్షవర్ధన్‌ను ఓదార్చి పరీక్షా కేంద్రానికి పంపారు. హర్షవర్ధన్ చూపిన ధైర్యాన్ని చూసి ఉపాధ్యాయులు, స్థానికులు కంటతడిపెట్టారు.

# తెలంగాణ రాష్ట్రంలో ఆల్‌టైమ్ గరిష్ఠానికి విద్యుత్ వినియోగం

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ వినియోగం రికార్డు స్థాయికి చేరుకుంది. రాష్ట్రంలో ఈ నెల 13వ తేదీన 341 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరిగింది. దీనితో తెలంగాణలో వినియోగం ఆల్ టైమ్ గరిష్ఠానికి చేరుకుంది. వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు అధికం కావడం, వ్యవసాయ రంగానికి విద్యుత్ వినియోగం పెరగడంతో రాష్ట్రంలో రోజురోజుకీ విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. ఇదిలా ఉండగా, రాష్ట్రంలో భవిష్యత్తు అవసరాలకు సిద్ధంగా ఉన్నట్లు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందిలేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసిన సిబ్బందికి ఆయన అభినందనలు తెలియజేశారు.

# మారుమూల ప్రాంతాలకు న్యాయ సేవలు చేరువ చేయడానికి మొబైల్ లోక్ అదాలత్ వ్యాన్లు ప్రారంభం






**వరంగల్, 14 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో నివసించే ప్రజలకు న్యాయ సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో రెండు మొబైల్ లోక్ అదాలత్ వ్యాన్లు (మల్టీ--యుటిలిటీ వాహనాలు) కొనుగోలు చేసినట్లు వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ ఆధ్వర్యంలో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ నిధులతో ఈ వాహనాలను కొనుగోలు చేసినట్లు ఆమె వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ పరిధిలో మొత్తం 34 జిల్లాలకు ఇప్పటివరకు నాలుగు మొబైల్ వ్యాన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వీటిని జిల్లా న్యాయ సేవాధికార సంస్థలు నెలవారీ రొటేషన్ పద్ధతిలో వినియోగిస్తూ చట్టపరమైన అక్షరాస్యత శిబిరాలు, న్యాయ సేవల ప్రచారం, అవగాహన కార్యక్రమాలు, జైలు సందర్శనలు వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు చట్టపరమైన అవగాహన కల్పించడంలో ఈ వాహనాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మార్గదర్శకాల మేరకు తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ప్యాట్రన్-ఇన్-చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి మరియు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ పి. సామ్ కోషి ఆధ్వర్యంలో ఈ రెండు మల్టీ యుటిలిటీ వాహనాలను కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈ మొబైల్ లోక్ అదాలత్ వ్యాన్ల ద్వారా జిల్లాలు, మండలాలు, గ్రామీణ ప్రాంతాల్లో చట్టపరమైన అక్షరాస్యత శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా సమాజంలోని బలహీన వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు చట్టపరమైన అవగాహన కల్పించడం, బాధితులకు వారి చట్టపరమైన హక్కులు, అర్హతలు, పరిహారం లేదా ఉపశమనం పొందడానికి అవసరమైన చర్యలపై మార్గనిర్దేశం చేయడం వంటి సేవలను ఈ వాహనాల ద్వారా అందించనున్నట్లు చెప్పారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, పేదరిక నిర్మూలన, ప్రజా సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను ప్రోత్సహించడం కూడా ఈ వాహనాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల్లో చట్టపరమైన అవగాహన పెంపొందించేందుకు షార్ట్ ఫిల్మ్‌ల ప్రదర్శనలు నిర్వహించడంతో పాటు మొబైల్ లోక్ అదాలత్‌లను ఏర్పాటు చేసి వివాదాలను త్వరగా, సామరస్యపూర్వకంగా పరిష్కరించుకునే అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లో నివసించే ప్రజలు న్యాయవాదులను సులభంగా సంప్రదించేందుకు ఈ వాహనాల్లో వీడియో కాన్ఫరెన్సింగ్ సదుపాయం కూడా కల్పించబడిందని తెలిపారు. దీని ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా న్యాయ నిపుణులకు వివరించి అవసరమైన న్యాయ సలహాలను పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా న్యూఢిల్లీలోని నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ మరియు భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విక్రమ్ నాథ్ హైదరాబాద్‌లోని హైటెక్స్ సమీపంలోని నోవాటెల్‌లో ఈ రెండు మొబైల్ లోక్ అదాలత్ వ్యాన్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సతీష్ చంద్ర శర్మ, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అనిరుద్ధ బోస్, నేషనల్ జ్యుడీషియల్ అకాడమీ డైరెక్టర్ జస్టిస్ పి. సామ్ కోషి, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి మరియు హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జస్టిస్ కె. లక్ష్మణ్, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల ప్రాధికార సంస్థ సభ్య కార్యదర్శి సిహెచ్. పంచాక్షరి తదితర న్యాయ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ మొబైల్ లోక్ అదాలత్ వ్యాన్ల ప్రారంభంతో మారుమూల ప్రాంతాల్లో నివసించే ప్రజలకు న్యాయ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని, న్యాయ అవగాహన పెంపొందించడంలో ఇది ఒక కీలక ముందడుగుగా నిలుస్తుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ పేర్కొన్నారు.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న సినీ గేయ రచయిత కాసర్ల శ్యామ్



**వరంగల్, 14 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

ప్రముఖ సినీ గేయ రచయిత కాసర్ల శ్యామ్ వరంగల్‌లోని భద్రకాళి అమ్మవారిని శనివారం దర్శించుకున్నారు. ఇటీవల ఎన్నో విజయవంతమైన చిత్రాలకు తన పాటలతో ప్రేక్షకుల మన్ననలు పొందిన ఆయనకు జాతీయ స్థాయిలో సినీ గేయ రచయితగా అవార్డు కూడా లభించింది. ఈ సందర్భంగా కాసర్ల శ్యామ్ మాట్లాడుతూ తాను వరంగల్ వాసినని, చిన్నప్పటి నుండి భద్రకాళి అమ్మవారిపై ఎంతో భక్తి ఉందని తెలిపారు. చిన్నతనం నుంచి అమ్మవారి దగ్గర ఎక్కువ సమయం గడిపేవాడినని, శనివారం కూడా ఎన్నో పనులు ఉన్నప్పటికీ అమ్మవారి దర్శనం చేసుకోవాలని తన మిత్రుడు గందె నవీన్ ప్రత్యేకంగా తీసుకుని వచ్చారని పేర్కొన్నారు. దేవస్థానంలో ధర్మకర్త తోనుపునూరి వీరన్న ఆధ్వర్యంలో భద్రకాళి దేవస్థానం ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి శేష వస్త్రాన్ని కాసర్ల శ్యామ్‌కు బహుకరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# మిత్రుడి కష్టంలో అండగా నిలిచిన 1989-90 బ్యాచ్ స్నేహితులు



**హసన్‌పర్తి, 14 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**

హసన్‌పర్తి మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన మేకల పుల్లయ్యకు అతని పాఠశాల మిత్రులు ఆర్థిక సహాయం అందించి నిజమైన స్నేహబంధాన్ని మరోసారి చాటిచెప్పారు. గ్రామంలో పంప్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న పుల్లయ్య మార్చి 3న విధులు నిర్వహిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు పడిపోవడంతో అతని కాలు విరిగింది. ఈ ఘటనను తెలుసుకున్న గ్రామ కారోబార్, గ్రామ కార్యదర్శి, గ్రామ సర్పంచ్ సహకారంతో వెంటనే పుల్లయ్యను హనుమకొండలోని చక్రవర్తి ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. పుల్లయ్య ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండటంతో చికిత్స ఖర్చులు భారంగా మారాయి. ఈ విషయం తెలుసుకున్న అతని పదో తరగతి (ఎస్ఎస్‌సి 1989--90 బ్యాచ్) మిత్రులు ఉదారంగా స్పందించారు. పెంబర్తి గ్రామ ప్రజలు మరియు దాతల సహకారంతో రూ.35,000ను సేకరించి శనివారం పుల్లయ్య ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సహాయాన్ని పెంబర్తి గ్రామ సర్పంచ్ తాళ్లపెల్లి కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి హేమలత చేతుల మీదుగా మిత్రబృందం పుల్లయ్యకు అందించింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తాళ్లపెల్లి కుమారస్వామి మాట్లాడుతూ, నేటి కాలంలో అనేక బంధాలు ఆర్థిక లావాదేవీలతో ముడిపడి ఉన్నప్పటికీ, 35 సంవత్సరాల క్రితం కలిసి చదివిన స్నేహితుడి కష్టసమయంలో అతని పరిస్థితిని గుర్తించి అండగా నిలిచిన ఎస్ఎస్‌సి 1989--90 బ్యాచ్ మిత్రబృందం నిజమైన స్నేహానికి ఉదాహరణగా నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎలుకరాజు సదానందం, దండుగుడం రాజుకుమార్, ఆరెల్లీ వెంకటస్వామి, కె. పరమేశ్వర చారి, మట్టేడ యుగంధర్, కందగట్ల శ్రీనివాస్, మేకల రవీందర్, బాలు, చాతల్ల సదానందం తదితరులు పాల్గొన్నారు. తన కష్టకాలంలో పరిస్థితిని అర్థం చేసుకుని అండగా నిలిచిన ఎస్ఎస్‌సి 1989--90 మిత్రబృందానికి, గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, సహకరించిన గ్రామ ప్రజలు, దాతలందరికీ పుల్లయ్య పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# మొబైల్ డేటా వృథా అవుతుందా?

**28 రోజుల ప్లాన్‌ను 'ఒక నెల' అని ఎందుకు పిలుస్తున్నారు?**
**పార్లమెంట్‌లో ప్రశ్నలు, ప్రజల్లో ఆగ్రహం**

**ఢిల్లీ జై భీమ్ న్యూస్**

భారతదేశంలో కోట్లాది మంది ప్రతిరోజూ మొబైల్ డేటాను ఉపయోగిస్తున్నారు. కానీ ఒక సాధారణ ప్రశ్న చాలా కాలంగా ప్రజల మనసుల్లో తిరుగుతోంది: మనం ఉపయోగించని డేటా ఎందుకు పోతుంది? ఒకరోజు మనకు ఇచ్చిన 1 జీబీ లేదా 2 జీబీ డేటా పూర్తిగా వాడకపోతే, అది మరుసటి రోజుకు ఎందుకు చేరదు? డబ్బు చెల్లించి కొనుగోలు చేసిన డేటా వినియోగించకపోతే కూడా ఎందుకు కంపెనీ దగ్గరే మిగిలిపోతుంది? ఈ ప్రశ్నలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.

**28 రోజుల ప్లాన్ -- 'ఒక నెల' అని మోసమా?**

టెలికాం కంపెనీలు తమ ప్లాన్లను "ఒక నెల రీచార్జ్" అని ప్రకటిస్తున్నాయి. కానీ చాలా ప్లాన్లు కేవలం 28 రోజులు మాత్రమే చెల్లుబాటు అవుతున్నాయి. సాధారణంగా ఒక నెల అంటే 30 లేదా 31 రోజులు. అయితే 28 రోజుల చొప్పున ప్లాన్ ఉంటే, సంవత్సరానికి వినియోగదారుడు 12 సార్లు కాకుండా దాదాపు 13 సార్లు రీచార్జ్ చేయాల్సి వస్తుంది. ఇది సాధారణ ప్రజల జేబుపై అదనపు భారం కాదా అని ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.

**పార్లమెంట్‌లో గొంతెత్తిన రఘూవా చదన్**

ఈ విషయంపై భారత పార్లమెంట్‌లో గొంతెత్తిన వారిలో ఒకరు రఘూవా చదన్. ఆయన ప్రశ్నించారు: "వినియోగదారుడు చెల్లించిన డేటా ఎందుకు వృథా అవుతుంది? 28 రోజుల ప్లాన్‌ను ఒక నెల ప్లాన్ అని ఎందుకు చెబుతున్నారు?" అయితే ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం ఇప్పటివరకు రాలేదు. ప్రజల ప్రశ్నలు ఇంకా గాల్లోనే తిరుగుతున్నాయి. చాలా దేశాల్లో డేటా రోల్‌ఓవర్ -- భారత్‌లో ఎందుకు లేదు? అనేక దేశాల్లో "డేటా రోల్‌ఓవర్" విధానం ఉంది. అంటే ఉపయోగించని డేటా తరువాతి రోజులకు లేదా తరువాతి నెలకు చేరుతుంది. కానీ భారతదేశంలో ఎక్కువ టెలికాం ప్లాన్లలో ఇది లేదు. దీనివల్ల వినియోగదారులు ప్రతిరోజూ కొత్త డేటా కొనాల్సి వస్తుంది -- ఇది కంపెనీలకు లాభదాయకంగా ఉంటుంది.

**జియో వచ్చిన తర్వాత మారిన దృశ్యం**

రిలయన్స్ జియో మార్కెట్‌లోకి రావడంతో డేటా ధరలు భారీగా తగ్గాయి. డిజిటల్ ఇండియాకు పెద్ద ఊపిరి పోసింది. కానీ ఇప్పుడు ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. మొదట్లో చౌకగా ఇచ్చిన డేటా ప్యాక్‌లు ఇప్పుడు ఖరీదవుతున్నాయి. ఇది వ్యాపార వ్యూహమే కావచ్చు -- కానీ వినియోగదారుల ప్రయోజనాలు కూడా రక్షించబడాలని డిమాండ్ పెరుగుతోంది.

**ప్రజల ప్రశ్నలు ఇప్పుడు ఇలా ఉన్నాయి:**


ఉపయోగించని డేటా ఎందుకు పోతుంది? 28 రోజులను ఒక నెలగా ఎందుకు చూపిస్తున్నారు? వినియోగదారులకు న్యాయం జరిగే విధానం ఎందుకు రావాలి? ఇవి కేవలం టెక్నికల్ ప్రశ్నలు కాదు -- వినియోగదారుల హక్కులు, పారదర్శకత, వ్యాపార నైతికత గురించినవి. చదువు, ఉద్యోగం, ఆన్‌లైన్ సేవలు, ప్రభుత్వ పనులు -- అన్నీ ఇప్పుడు డేటాపైనే ఆధారపడుతున్నాయి. అందుకే ఈ ప్రశ్నలు సాధారణ ప్రజల జీవితాలకు సంబంధించినవి. సోషల్ మీడియాలో ఈ చర్చ ఊపందుకుంటోంది. ప్రజలు ప్రశ్నలు అడిగితే మార్పు రావడం ఖాయమని అంటున్నారు. డిజిటల్ ఇండియా అంటే కేవలం వేగవంతమైన ఇంటర్నెట్ కాదు -- వినియోగదారులకు న్యాయం జరిగే వ్యవస్థ కావాలి. మన డబ్బు విలువైనది. మన ప్రశ్నలు కూడా అంతే విలువైనవి. ప్రజాస్వామ్యంలో చివరి మాట ఎప్పుడూ ప్రజలదే.

# ఫోర్జరీదారులకు పవర్ ఎక్కువ

**తప్పుడు ప్రచారాలతో రెచ్చిపోతున్న ప్రభుత్వ ఉద్యోగులు**
**వృద్ధురాలును వేధిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు**
**ఫోర్జరీ పత్రాలను సృష్టించుకుని సమాజాన్ని తప్పుతోవ పట్టిస్తున్నారు**
**ప్రార్థన సంఘాన్ని,చర్చ్ ను ఖాళి స్థలం అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు**
**నిజాన్ని ప్రశ్నిస్తే ఎక్కడలేని ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఫోర్జరిదారులు**
**వరంగల్ పాస్టర్ జోసెఫ్ సంఘంలోనే వడ్డేపల్లి చర్చి గురించి విచారణ జరగాలి**
**సంఘంతో సంబంధం లేని వ్యక్తులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు**
**బహిరంగ చర్చలో బయటపడనున్న ఫోర్జరీ పత్రాల బాగోతాలు**

**హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-**

హన్మకొండ జిల్లాలోని వడ్డేపల్లి ఎన్జీవోస్ కాలనీకి చెందిన క్రైస్తవ సంఘాన్ని,క్రైస్తవ చర్చిని ఖాళీ స్థలం అంటూ ప్రచారం చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులైన ఫోర్జరీదారుల చేతిలో నుండి రక్షణ కల్పించాలంటూ చర్చి వ్యవస్థాపక నిర్మాణ కర్త కీర్తిశేషులు రాజమౌళి పాస్టర్ సతీమణి పుష్పతో పాటు కుమారులు మట్టెపల్లి శ్యాం, మట్టెపల్లి జైపాల్ తో పాటు సంఘస్తులు వేడుకుంటున్నారు.1997లో క్రైస్తవ విశ్వాసిగా సంఘంలోనికి వచ్చిన పోలీస్ శాఖకు చెందిన పాయిరాల కృష్ణ ప్రస్తుతం ఏర్ ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్నాడు.అతని సోదరుడు పాయిరాల ప్రసాద్ 2001లో విశ్వాసిగా సంఘంలో చేరాడు.ప్రస్తుతం జూనియర్ లెక్చరర్ గా గవర్నమెంట్ జూనియర్ కళాశాల హన్మకొండలో పనిచేస్తున్నాడు.వీళ్ళు ఇద్దరు సోదరులు కలిసి చాలా చాకచక్యంగా 2025లో ఫేయిత్ హోమ్ చర్చ్ మినిస్ట్రీస్ సొసైటీని ఫోర్జరీ పేపర్లతో వాళ్ల పేర్లు మీదికి మార్చుకొని ప్రస్తుతం పరిచర్య జరుగుతున్న సంఘాన్ని విచ్ఛిన్నం చేయడం కోసం వాళ్ల సమీప బంధువైన వరంగల్ పాస్టర్ జోసెఫ్ సహకారంతో సంఘాన్ని విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారని సంఘస్తులు కుటుంబ సభ్యులు ఎంతో ఆవేదన చెందుతున్నారు.కీర్తిశేషులు రాజమౌళి పాస్టర్ కుటుంబ సభ్యులపై పోలీస్ అధికారుల కురాజకీయ నాయకులకు పలుమార్లు తప్పుడు సమాచారాలిస్తూ ఖాళీ స్థలాన్ని కబ్జా చేస్తున్నారని,సొసైటీని కబ్జా చేస్తున్నారని పలు రకాల తప్పుడు అభియోగాలను మోపుతూ వాళ్ళందర్నీ మానసికంగా ఆర్థికంగా అనేక వేధింపులకు గురిచేయడమే కాకుండా పోలీస్ ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం ఇస్తూ సంఘాన్ని ,సేవ పరిచర్యను సంఘస్తులను పాస్టర్ కుటుంబ సభ్యులను విచ్ఛిన్నం చేయడం కోసం ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తున్నారని సంఘస్తులు వాపోతున్నారు.దివి 25/2/2026 న పాయిరాల. కృష్ణ,పాయిరాల ప్రసాద్,ఇతరులతో కలిపి అడిషనల్ డీసిపి ఏఆర్ విభాగానికి చెందిన అధికారికి ఇచ్చిన వినతిపత్రం ఆధారంగా వడ్డేపల్లి ఎన్జీవోస్ కాలనీలోని చర్చి ముందు బహిరంగ విచారణ చేపట్టాలని అట్టి విచారణ ఆధారంగా తప్పులకు పాల్పడిన వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని సంఘస్తులు ప్రాధేయపడుతున్నారు.పదేపదే పోలీస్ అధికారులకు తప్పుడు సమాచారాలు ఇస్తూ వాళ్ళ సమయాలను వృధా చేస్తుండడమే కాకుండా రాజకీయంగా వాళ్లకు పలుకుబడులు ఉన్నాయంటూ సంఘస్తులను తీవ్రమైన భయభ్రాంతులకు గురి చేయడం అనేది భరించరానిదిగా మారిపోయి సంఘస్తులపై దినదినానికి వేధింపులు పెరిగిపోతున్నాయని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సంఘాన్ని రక్షించడం కోసం క్రైస్తవులను కాపాడడం కోసం పాస్టర్ రాజమౌళి కుటుంబానికి అండగా నిలుస్తున్న సహకారులను, జర్నలిస్టులను పలు రకాల ప్రలోభాలకు గురి చేసే ప్రయత్నాలు చేస్తూనే ఏకంగా వాళ్లపై కూడా పోలీస్ అధికారులకు తప్పుడు సమాచారం చేరవేస్తూ రాజకీయ పలుకుబడిని ప్రదర్శించడం చూస్తుంటే సంఘాన్ని విచ్ఛిన్నం చేయాలనే బలమైన సంకల్పాన్ని వరంగల్ పాస్టర్ జోసెఫ్ ఆధ్వర్యంలో రాజకీయ కుట్రలు జరుగుతున్నట్లు సంఘస్తులు పలు అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు.ఫెయిత్ హోమ్ చర్చ్ మినిస్ట్రీని తప్పుడు ప్రచారాలతో అభాసుపాలు చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు సదరు వ్యక్తులు ఫోర్జరీ పత్రాలతో సొసైటీ మార్పిడి చేసుకున్న వ్యక్తులతో పాటు పాస్టర్ జోసఫ్ అంతా కలిసి పోలీస్ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్న విధానంపై మీడియా సమక్షంలో గాని పోలీసు ఉన్నతాధికారి సమక్షంలో గాని సంఘ సభ్యుల సమక్షంలో గాని మౌఖిక మోక విచారణలో గానీ అన్నిటికన్నా మించి వరంగల్ పాస్టర్ జోసఫ్ సంఘంలోనే పూర్తి ఆధారాలతో కూడిన విచారణ జరిపించి సంఘానికి సంఘ పరిచర్య కొనసాగిస్తున్న పాస్టర్ రాజమౌళి కుటుంబ సభ్యులకు సంఘస్తులకు రక్షణగా నిలుస్తున్న సహకారులకు అండగా నిలవాలని పోలీస్ అధికారులను సంఘస్తులు వేడుకుంటున్నారు.ఇలాంటి ఫోర్జరీ దారుల వెనకాల పలుకుబడి కలిగిన రాజకీయ నేత ఎమ్మెల్యే స్థాయిలో పైరవీలు చేస్తున్నారని అట్టి పైరవీలను అడ్డం పెట్టుకొని సదరు ఉద్యోగులు, ఫోర్జరీదారులు సంఘస్తులను తీవ్రమైన భయభ్రాంతులకు గురి చేస్తున్నారని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్,సెంట్రల్ జోన్ డిసిపి ధార.కవిత,నిఘా విభాగం ఏసీపి జితేందర్ రెడ్డి ఎన్జీవోస్ కాలనీకి చెందిన చర్చ్ విశ్వాసులను కనుకరించి వాళ్లకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.



NEW MEMBER SHIP LETTER

To

The President/Secretary
"Faith Home Church Ministries Society"
(Regd.No.160/2005),
H.No.2-8-302/3, N.G.O.'s Colony, Waddepally,
Hanamkonda, Warangal Dist.

Sir,

SUB:- New membership "Faith Home Church Ministries Society" (Regd.No.160/2005), H.No.2-8-302/3, N.G.O.'s Colony, Waddepally, Hanamkonda, Warangal Dist.. - Requested - Regarding.


-000-

I am willing to Join in "Faith Home Church Ministries Society as New member (Secretary) from today onwards and I shall obey and binding on Rule framed by the Society from time to time.

Kindly accept my membership (Secretary) to the society with immediate effect.

President/Secretary
"Faith Home Church Ministries Society"
(Regd.No. 160/2005),
H.No: 2-8-302/3, N.G.O.'s Colony, Waddepally,
Hanamkonda, Warangal Dist.

Yours faithfully,
(PAYERALA KRISHNA)
H.No.2-8-306/13,Raghavendra Nagar,
Phase -II Waddepally,
Hanamkonda,Hanumakonda Dist.



NEW MEMBER SHIP LETTER

To

The President/Secretary
"Faith Home Church Ministries Society"
(Regd.No.160/2005),
H.No.2-8-302/3, N.G.O.'s Colony, Waddepally,
Hanamkonda, Warangal Dist.

Sir,

SUB:- New membership "Faith Home Church Ministries Society" (Regd.No.160/2005), H.No.2-8-302/3, N.G.O.'s Colony, Waddepally, Hanamkonda, Warangal Dist.. - Requested - Regarding.

-000-

I am willing to Join in "Faith Home Church Ministries Society as New member (Vice President) from today onwards and I shall obey and binding on Rule framed by the Society from time to time.

Kindly accept my membership (Vice President) to the society with immediate effect.

President/Secretary
"Faith Home Church Ministries Society"
(Regd.No. 160/2005),
H.No: 2-8-302/3, N.G.O.'s Colony,
Hanamkonda, Warangal Dist.

Yours faithfully,
(P.PRASAD)
H.No.1-9-660,Police Colony,
Subedari, HNK, Warangal.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem



# ఏపీలో మొదలైన ‘ఉస్తాద్ భగత్ సింగ్’ అడ్వాన్స్ బుకింగ్స్

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న యాక్షన్ డ్రామా ‘ఉస్తాద్ భగత్ సింగ్’. ఈ నెల 19న వస్తున్న ఈ సినిమా కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నేపథ్యంలో ఒక కీలకమైన అప్‌డేట్ వచ్చింది. ఏపీలో ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. దీంతో థియేటర్ల వద్ద సందడి మొదలైంది. బ్లాక్‌బస్టర్ హిట్ ‘గబ్బర్ సింగ్’ తర్వాత పవన్ కల్యాణ్, దర్శకుడు హరీశ్ శంకర్ కలయికలో వస్తున్న సినిమా కావడంతో ‘ఉస్తాద్ భగత్ సింగ్’పై మొదటి నుంచి భారీ అంచనాలు ఉన్నాయి. ఆ అంచనాలకు తగ్గట్టే ఇప్పుడు సినిమా సందడి మొదలైంది. ఏపీలోని పలు సినిమా హాళ్లు నెమ్మదిగా అడ్వాన్స్ బుకింగ్స్‌ను తెరుస్తున్నాయి. ఇందులో బెనిఫిట్ షోలకు సంబంధించిన టికెట్లను కూడా అందుబాటులో ఉంచుతున్నారు. త్వరలోనే అన్ని థియేటర్లలోనూ బుకింగ్స్ పూర్తిస్థాయిలో మొదలుకానున్నాయి. అభిమానుల ఉత్సాహాన్ని మరింత పెంచుతూ ఈ రోజు సాయంత్రం 6.30 గంటలకు సినిమా ట్రైలర్‌ను కూడా విడుదల చేయనున్నారు. ఈ చిత్రంలో పవన్ కల్యాణ్ సరసన శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, యలమంచిలి రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ‘సంతోషం’ చిత్ర దర్శకుడు దశరథ్ స్క్రీన్‌ప్లే అందించాడు. దేవి శ్రీ ప్రసాద్ పాటలు స్వరపరచగా, తమన్ నేపథ్య సంగీతం అందించడం విశేషం.

# పండంటి బిడ్డకు జన్మనిచ్చిన సినీ నటి పూర్ణ



టాలీవుడ్ నటి, ‘ఢీ’ ఫేమ్ పూర్ణ (షామ్నా ఖాసిమ్) తన అభిమానులతో ఒక సంతోషకరమైన వార్తను పంచుకున్నారు. ఆమె రెండోసారి తల్లి అయ్యారు. ఈ ఉదయం 4.25 గంటలకు ఒక పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చినట్లు సోషల్ మీడియా వేదికగా ఆమె ప్రకటించారు. తన జీవితంలోకి వచ్చిన ఈ చిన్నారి అపురూపమైన కానుక అని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా డెలివరీ సాఫీగా జరిగినందుకు దేవుడికి, ఆసుపత్రి సిబ్బందికి పూర్ణ తన కృతజ్ఞతలు తెలిపారు. పూర్ణకు 2022లో దుబాయ్ వ్యాపారవేత్త షానిద్ ఆసిఫ్ అలీతో వివాహం జరిగింది. వీరికి 2023లో బాబు హమ్దాన్ జన్మించాడు. ఇప్పుడు మరోసారి తల్లి అయినట్టు పూర్ణ తీపి కబురు అందించారు. ఈ సందర్భంగా సినీ తారలు, అభిమానులు పూర్ణ దంపతులకు సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలుపుతున్నారు.



# రణవీర్ తో కలిసి నటించడం నా డ్రీమ్: భూమి పెడ్నేకర్

బాలీవుడ్ నటి భూమి పెడ్నేకర్ తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన మనసులోని మాటను బయటపెట్టారు. రణ్‌వీర్ సింగ్ నటించిన స్పై థ్రిల్లర్ ‘ధురంధర్’ చూసిన తర్వాత ఆ సినిమా మేకింగ్‌కు తాను ఫిదా అయ్యానని, దర్శకుడు ఆదిత్య ధర్, రణ్‌వీర్ సింగ్‌లతో కలిసి పనిచేయడం తన కల అని ఆమె పేర్కొన్నారు. సాధారణంగా మితిమీరిన మాస్ ఎలిమెంట్స్ ఉండే చిత్రాలు చూస్తే తనకు నిద్ర వస్తుందని, కానీ ‘ధురంధర్’ మాత్రం తనను కట్టిపడేసిందని భూమి నిజాయతీగా చెప్పారు. సినిమా కలెక్షన్ల ధోరణిపై కూడా భూమి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పరిశ్రమలో ‘ఓపెనింగ్ వీకెండ్’ కలెక్షన్ల ఆధారంగానే సినిమా ఫలితాన్ని నిర్ణయించేస్తున్నారని, దీనివల్ల కంటెంట్ ఉన్న చిన్న సినిమాలు థియేటర్లలో నిలబడలేకపోతున్నాయని ఆమె విశ్లేషించారు. మంచి కంటెంట్ ఉన్న చిత్రాలు నెమ్మదిగా ప్రేక్షకాదరణ పొందుతాయని, కానీ శుక్రవారం నాటి అంకెలను చూసి జడ్జిమెంట్ ఇవ్వడం సరికాదని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఆమె ఇమ్రాన్ ఖాన్ చాలా కాలం తర్వాత తిరిగి వెండితెరపైకి వస్తున్న ‘అధూరే హమ్ అధూరే తుమ్’ చిత్రంలో నటిస్తున్నారు.